


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 11 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం | 17 సెప్టెంబర్ 2024 | పేజీలు : 12 | వెల : 2/-



## పవన్ కళ్యాణ్ అరుదైన ఫీట్

### ప్రపంచ రికార్డు సర్టిఫికెట్ ..!

**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అరుదైన ఘనత సాధించారు. కూటమి ప్రభుత్వంలో కీలకంగా మారిన పవన్ కళ్యాణ్.. సర్కార్ ఏర్పాటు తర్వాత డిప్యూటీ సీఎంగా తనదైన ముద్ర ఉండేలా చూసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఏరికోరి తీసుకున్న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో సంస్కరణలకు ప్రయత్నిస్తున్న పవన్.. అప్పుడే ఓ వరల్డ్ రికార్డు కూడా సాధించారు. ఈ మేరకు ఆయన సర్టిఫికెట్ కూడా అందుకున్నారు. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లోనే తనకు అప్పగించిన పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ తరఫున ప్రపంచ రికార్డ్ సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించినందుకు గానూ ఈ ప్రపంచ రికార్డ్ దక్కింది. వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ఆంధ్ర ప్రదేశ్ లో ఆగస్టు 23వ తేదీన నిర్వహించిన గ్రామ సభలకు రికార్డుగా గుర్తింపు ఇచ్చింది. ఇందుకు సంబంధించిన రికార్డ్ పత్రాన్ని, మెడల్ ను ఇవాళ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ అఫిషియల్ రికార్డ్స్ మేనేజర్ శ్రీ క్రిస్టఫర్ టేలర్ క్రాఫ్ట్ అందచేశారు. హైదరాబాద్‌లోని **మిగతా 2లో..**



## చంద్రబాబు సొంత జిల్లాలో ఇబ్బందులు

### కుప్పంలో దర్జాగా పనికిరాని ఇసుకతో?


*ఆంధ్రప్రదేశ్ లో గత వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన ఇసుక విధానాన్ని చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసింది. ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం కొత్త ఇసుక విధానాన్ని అమలు చేసింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో సీనరేజ్, ఇసుక తవ్వకాలకు మాత్రమే నామమాత్రంగా తక్కువ డబ్బులు వసూలు చేస్తూ సామాన్య ప్రజలకు ఇసుకను అందిస్తున్నారు. చంద్రబాబు నాయుడు సొంత జిల్లా చిత్తూరులో ఇసుకకు డిమాండ్ ఎక్కువ అయ్యింది. చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం కుప్పం తో పాటు పలమనేరు, పుంగనూరు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో ఇసుకకు చాలా డిమాండ్ ఏర్పడింది. చిత్తూరు జిల్లాలో కేవలం రెండు ఇసుక స్టాక్ పాయింట్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి.*

**చిత్తూరు, విశ్వంవాయిస్ న్యూస్ :**

చిత్తూరు జిల్లాలో రెండు ఇసుక పాయింట్లు అందుబాటులో ఉండటంతో ఇతర ప్రాంతాల్లోని ప్రజలకు సరైన సమయంలో ఇసుక అందుబాటులో లేదు. ఇలాంటి పరిస్థితుల్లో సరైన సమయంలో ఇసుక అందక సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మూడు నియోజకవర్గాల పరిధిలో మరో ఇసుక స్టాక్ నాయింట్ అందుబాటులోకి వస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రజల అభిప్రాయం చేస్తున్నారు. జూలై 8వ తేదీ నుండి చిత్తూరు జిల్లాలో ఉచిత ఇసుక విధానం అమలులోకి వచ్చింది. చిత్తూరు మండలంలోని దిగువమాసాపల్లి, పాలూరు ప్రాంతాల్లో, గంగవరం మండలంలోని బైరెడ్డిపల్లి క్రాస్ వద్ద ఇసుక పాయింట్లు ఏర్పాటు చేశారు. చిత్తూరు జిల్లాలోని రెండు ఇసుక డిపోలో టన్నుకు రూ. 150 మాత్రమే వసూలు చేస్తున్నారు. ఆన్లైన్ ద్వారా రూ. 770 రూపాయలు చెల్లిస్తే ఒక ట్రాక్టర్ ఇసుక తీసుకుని వెళ్లవచ్చని సంబంధిత అధికారులు ఇప్పటికే ప్రకటించారు. ఒకవేళ ఇసుకను తీసుకువెళ్లడానికి సొంత వాహనాలు లేకుంటే ఇసుక రవాణా చేయడానికి అదనంగా డబ్బులు చెల్లించాలని అధికారులు అంటున్నారు. ప్రస్తుతం పాలూరు దిగువమాసా **మిగతా 2లో..**

### వక్ఫ్ ఆస్తులకు మోదీ సర్కార్

## సేఫ్ హ్యాండ్స్ !




**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**

మోదీ 3.0లో దేశం సమగ్రాభివృద్ధి దిశగా సాగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వక్ఫ్ చట్టాన్ని సవరించడం అనివార్యమైంది. దీనికి బీజేపీ ప్రతిపాదించిన సవరణలు దేశంలో ఫ్లాష్ పాయింట్‌గా మారాయి. చర్చలకు తెర తీశాయి. వక్ఫ్ ఆస్తుల పరిధి **మిగతా 2లో..**

### ఈ ఎన్నికలు గాంధీ-అబ్దుల్లా కుటుంబానికి

## బీజేపీకి మధ్య జరుగుతున్నాయి



**జమ్మూకశ్మీర్ :** జమ్మూకశ్మీర్‌లో జరగనున్న ఎన్నికలు కాంగ్రెస్-నేషనల్ కాన్ఫరెన్స్ కూటమికి, బీజేపీకి మధ్య స్పష్టమైన పోటీ అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం అన్నారు. ఆర్టికల్ 370ని పునరుద్ధరించాలని ఒకవైపు లక్ష్యంగా పెట్టుకుంటే **మిగతా 2లో..**

## జగన్‌పై నారా లోకేష్ సెటైర్లు



### జగన్ ఎక్కడ చదివాడో.. ఏం చదివాడో ఎవరికి తెలుసు ?

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

గత వైసీపీ ప్రభుత్వం లో విద్యా శాఖను జగన్ అంతగా ఉద్ధరించివుంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గిపోయిందో అని సమాధానం చెప్పాలని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మాజీ సీఎం జగన్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల విషయంలో జగన్ ఇష్టం వచ్చినట్లు నిర్ణయాలు తీసుకుని విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్నారని నారా లోకేష్ ఆరోపించారు. జగన్ అప్పట్లో తీసుకున్న తప్పుడు నిర్ణయాల వలనే ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 75,000 మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని మంత్రి నారా లోకేష్ ఆరోపించారు. మా ప్రభుత్వం ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నదని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో జీవితాల గురించి ఆలోచిస్తామని, నిపుణులతో చర్చించి వచ్చే విద్యా సంవత్సరం నుండి పరీక్షా విధానంలో మార్పులు తీసుకువస్తామని మంత్రి నారా లోకేష్ అన్నారు. వచ్చే సంవత్సరం ఆరవ తరగతి నుండి సీబీఎస్‌ఈ పరీక్షలు రాసేందుకు విద్యార్థులను సిద్ధం చేస్తామని మంత్రి నారా లోకేష్ అన్నారు. జగన్ ఎక్కడ చదివాడో, అసలు ఆయన ఏం చదివాడు ఆయనకే తెలియదని, ఇప్పుడు ఆయన విద్యా **మిగతా 2లో..**

## జనసేన నుంచి జానీ మాస్టర్ సస్పెండ్..?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

టాలీవుడ్ ప్రముఖ కొరియోగ్రాఫర్, జనసేన పార్టీ నేత జానీ మాస్టర్ వివాదంలో చిక్కుకున్నారు. ఆయనపై లైంగిక వేధింపుల కేసు నమోదైంది. ఈ మేరకు ఆయన వద్ద అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ గా పనిచేసిన ఒక యువతి జానీ మాస్టర్ పై కేసు పెట్టింది. 2019 ఢీ షో ప్రోగ్రామ్ లో భాగంగా ఆయనతో కలిసి ముంబై వెళ్లినప్పుడు ఆయన తనపై అత్యాచారం చేశారని ఆ యువతి తన ఫిర్యాదులో పేర్కొంది. అత్యాచారం చేయడమే కాకుండా మతం మార్చుకుని తనను పెళ్లి చేసుకోవాలని బెదిరించారని ఆరోపించింది. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించారని ఆరోపించింది. షూటింగ్‌కు సంబంధించిన వాహనంలోనూ పలుమార్లు లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొంది. ఆగస్టు 28న అనుమానాస్పద పార్శిల్ తన ఇంటి ముందు ఉందని దానిపై 'ఇదే నీ చివరి షూటింగ్' అని రాసి ఉన్నట్లు బాధితురాలు తెలిపారు. తనకు **మిగతా 2లో..**



### ఐదోసారి జూనియర్ డాక్టర్లను చర్చలకు

## మమతా బెనర్జీ

**కోల్‌కతా :** కలకత్తా ఆర్జీ కర్‌లో జూనియర్ వైద్యురాలు అత్యాచారం, హత్యకు గురైంది. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటన జరిగినప్పటి నుంచి పశ్చిమ బెంగాల్ లో జూనియర్ డాక్టర్లు సమ్మె చేస్తున్నారు. అక్కడి ప్రభుత్వం వారితో చర్చలు **మిగతా 2లో..**

### జగన్ కోటి చెక్కు....

## వైసీపీకి పెద్ద చిక్కు




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

జగన్ కోటి రూపాయలు వరద బాధితుల సహాయార్థం ఇస్తామని ప్రకటించారు. ఆయన ఏమైనా సామాన్యుడా వైసీపీ అధినేత, అంతే కాదు అయిదేళ్ల పాటు ఏపీని ఏలిన సీఎం. ఇపుడు బాధ్యత కలిగిన ప్రతిపక్ష నేత. అందువల్ల ఆయన వరదలలో నానా ఇబ్బందులు **మిగతా 2లో..**

### వరద బాధితుల కోసం దివీస్ మేనేజింగ్ డైరెక్టర్

## డాక్టర్. మురళి.కే.దివి 15 కోట్ల సహాయం





**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో భారీ వర్షాలతో సంభవించిన వరదల నేపథ్యంలో అనేక లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవ్వడంతో ఆయా ప్రాంతాల్లోని ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వాలు బాధితులను ఆదుకోవడానికి ప్రజల మద్దతు కోసం పిలుపునిచ్చాయి. రెండు రాష్ట్రాల గౌరవ ముఖ్యమంత్రులు పరిశ్రమలు/పౌరులను ప్రత్యక్ష విరాళాలు అందించడం లేదా స్వచ్ఛందంగా చేపట్టే ప్రజోపయోగ కార్యక్రమాల ద్వారా గానీ సహకరించాలని కోరారు. వార్తల ద్వారా వెంటనే స్పందించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన దివిస్ ల్యాబ్స్, అక్షయ పాత్ర ఫౌండేషన్ ద్వారా ఈ వరద సమయంలో రూ. 5 కోట్ల రూపాయలతో సుమారు 8 రోజుల పాటు 16 లక్షల మందికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్న రాత్రి భోజనాలు సమకూర్చి ప్రభుత్వ ప్రతిపాదిత ముంపు ప్రాంత వాసులకు ప్రభుత్వాధికారుల సహకారంతో స్వయంగా అందించి అనేకమంది ఆకలి తీర్చడమే **మిగతా 2లో..**

## ఆంధ్రప్రదేశ్‌లోనూ హైడ్రా!?



### మంత్రి నారాయణ సంచలన వ్యాఖ్యలు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

తెలంగాణలో హైడ్రా వ్యవస్థను ఏర్పాటు చేసి చెరువులు, నాళాలను ఆక్రమించి కట్టిన నిర్మాణాలను ఆ రాష్ట్ర ప్రభుత్వం కూల్చివేస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణలో హైడ్రా వ్యవస్థను ఏర్పాటు చేసి చెరువులు, నాళాలను ఆక్రమించి కట్టిన నిర్మాణాలను ఆ రాష్ట్ర ప్రభుత్వం కూల్చివేస్తున్న సంగతి **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

## అరుదైన ఫీట్

పవన్ కళ్యాణ్ నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. ఒకే రోజు ఈ స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో సభలు నిర్వహించడం అతి పెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తున్నట్లు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ప్రతినిధి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామ సభలు నిర్వహించకపోవడం, పంచాయతీలను నిర్వీర్యం చేయడాన్ని తీవ్రంగా పరిగణించిన పవన్ కళ్యాణ్ తాము అధికారంలోకి రాగానే దీనిపై రివ్యూ చేశారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 13326 సభలు నిర్వహించి అందులో స్థానికంగా చేపట్టాల్సిన పనులపై తీర్మానాలు చేయించారు. దీంతో పంచాయతీలకు కొత్త కళ వచ్చినట్లయింది. అలాగే పంచాయితీలకు ప్రత్యేకంగా నిధులు కూడా కేటాయించారు.

## సేఫ్ హ్యాండ్స్ !

దాని అధికారాల దుర్వినియోగం గురించి ప్రశ్నలు తలెత్తుతూ వస్తోన్నాయి. వక్ఫ్ అంటే ఏమిటి? అది ఎలా వివాదాస్పదమౌతోంది?, బీజేపీ చేపట్టిన సంస్కరణలు వక్ఫ్ ల్యాండ్ స్కేప్‌ను ఎందుకు పునర్నిర్మించగలవు అనే విషయాలను పరిశీలిద్దాం. వక్ఫ్ అనేది ఇస్లామిక్ ఛారిటబుల్ ఎండోమెంట్‌కు ప్రతీక. దీనికి సంబంధించిన ఆస్తి మొత్తం కూడా మతపరమైన కార్యకలాపాలు, ధార్మిక ప్రయోజనాల కోసం విరాళంగా ఇచ్చినవే. ఆస్తిని వక్ఫ్‌కు విరాళంగా అందించిన తరువాత దాన్ని విక్రయించడం లేదా మరొకరి పేరు మీద బదిలీ చేయడం అసాధ్యం. ఆ ఆస్తి మొత్తం కూడా శాశ్వతంగా ఛారిటబుల్ ట్రస్ట్‌లో ఉండిపోతుంది. ఇది- సిద్ధాంతపరంగా గొప్పదే అయినప్పటికీ.. ఆచరణలో విఫలమౌతోందనే అభిప్రాయాలు ఉన్నాయి. విరాళంగా ఇచ్చిన ఆస్తుల దుర్వినియోగం జరుగుతోందని, చట్టవిరుద్ధమైన క్లెయిమ్‌లు సంభవిస్తోన్నాయనే ఆరోపణలు విస్తృతంగా వినిపిస్తోన్నాయి. వక్ఫ్ ఎదుర్కొంటోన్న ప్రాథమిక వివాదాల్లో ఒకటి- దాని పరిధిలో క్లెయిమ్ చేసిన ఆస్తుల మొత్తం. సరైన డాక్యుమెంటేషన్ లేదా ధృవీకరణ అనేది లేకుండానే దేశవ్యాప్తంగా ప్రైవేట్ భూములు మొదలుకుని రియల్ ఎస్టేట్ వరకు వేల ఎకరాలు- వక్ఫ్‌కు చెందినవిగా గుర్తించారనే వివాదాలు తరచు తలెత్తుతుంటాయి. తమ వ్యక్తిగత ఆస్తులు సైతం తమకు తెలియకుండా లేదా తమ అనుమతి తీసుకోకుండా వక్ఫ్ బోర్డులకు చెందినవిగా నమోదు చేసినట్లు గుర్తించారు. ఇది అనేకసార్లు న్యాయ పోరాటాలకు దారితీసింది. కొన్ని సంవత్సరాలుగా ఇలాంటి వివాదాలు న్యాయస్థానాల్లో ఉంటోన్నాయి. ఈ వక్ఫ్ చట్టాన్ని భఆక్రమణ కోసం దుర్వినియోగం చేస్తోన్నారనే ఆందోళనలు జరిగిన సందర్భాలు లేకపోలేదు. వక్ఫ్ భూమిని వాణిజ్యపరంగా వినియోగించుకోవడం వివాదాస్పద అంశం. వక్ఫ్ ఆస్తులను ధార్మిక ప్రయోజనాల కోసం మాత్రమే ఉద్దేశించబడినప్పటికీ- చాలా వరకు వాణిజ్య కార్యకలాపాల కోసం వాడుకుంటోన్నారనే ఆరోపణలు చాలా ఉన్నాయి. వక్ఫ్ భూమిని వాణిజ్య ప్రయోజనాల కోసం ప్రైవేట్ సంస్థలకు లీజుకు ఇచ్చిన ఉదంతాలు అనేకం. ఒకరు విరాళంగా ఇచ్చిన ఆస్తులను తమకు ఆదాయాన్ని సమకూర్చే వెంచర్‌గా మార్చుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వక్ఫ్ భూమిని ఈ వాణిజ్యపరమైన వినియోగం కోసం వినియోగించుకోవడం పట్ల ఆగ్రహావేశాలు వ్యక్తమైన పరిస్థితులు లేకపోలేదు. ఈ సమస్యల పరిష్కారానికి మోదీ ప్రభుత్వం వక్ఫ్ చట్టానికి సవరణలను ప్రతిపాదించింది. వక్ఫ్ సవరణ బిల్లు కఠినమైన నిబంధనలను ప్రవేశపెట్టడానికి, పారదర్శకతను పెంచడానికి, వక్ఫ్ ఆస్తుల దుర్వినియోగాన్ని నిరోధించడానికి దోహదపడుతుంది. వక్ఫ్ భూముల నిర్వహణకు మరింత పటిష్టమైన ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం ఈ సవరణల ముఖ్య ఉద్దేశం. ప్రతిపాదిత సంస్కరణల పట్ల ఇస్లామిక్ సంస్థల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురుకావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ బిల్లు తమ మతపరమైన హక్కులపై దాడిగా ఆయా సంస్థలు అభివర్ణిస్తోన్నాయి. వ్యక్తిగత, వాణిజ్య ప్రయోజనాల కోసం వక్ఫ్ ఆస్తులను వినియోగించుకోవడాన్ని అరికట్టడానికి ఈ బిల్లును సవరించాల్సిన అవసరం ఉందంటూ మద్దతిచ్చే వాళ్లూ చాలామందే ఉన్నారు. ఈ సవరణలకు ఆమోదం లభించితే దేశంలో వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో విప్లవాత్మక మార్పులను తీసుకురావచ్చు. వక్ఫ్ క్లెయిమ్‌లను తప్పకుండా ధృవీకరించడం అనేది కేంద్రం చేపట్టిన కీలక సవరణల్లో ఒకటి. ఈ సవరణ వల్ల చట్టబద్ధమైన ఆస్తులు మాత్రమే వక్ఫ్ పరిధిలోకి వస్తాయి. ఈ బిల్లు వక్ఫ్ భూములను వాణిజ్య అవసరాల కోసం వినియోగించడాన్ని అడ్డుకుంటుంది. విరాళంగా ఇచ్చిన ఆస్తులను సొంత ప్రయోజనాల కోసం వాడుకోవడం, వాటిని ప్రైవేటు వ్యక్తులు లేదా సంస్థలకు లీజుకు ఇవ్వడాన్ని అరికడుతుంది. వక్ఫ్ బోర్డు కార్యకలపాల్లో పారదర్శకతను పెంచడానికి మోదీ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేస్తోంది. వక్ఫ్ చట్టంలో సవరణలు చేయడం వల్ల మతపరమైన సంఘాల హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదని కేంద్రం భరోసా ఇస్తోంది. పైగా వాటిల్లో జవాబుదారీతనం పెరుగుతుందని స్పష్టం చేస్తోంది. దేశ విభజన సమయంలో వలస వెళ్లిన వారికి సంబంధించిన ప్రైమ్ ఎవాక్యూ ప్రాపర్టీలను వక్ఫ్‌గా మార్చడంలో కాంగ్రెస్ పార్టీ పాత్రను చాలామంది విమర్శిస్తోన్నారు. ఈ చర్య మెజారిటీ ప్రజల హక్కులను విస్మరించిందని, రాజకీయ లబ్ధి కోసం మైనారిటీ వర్గాలను సంతృప్తి పరచడానికి ఒక మార్గంగా భావించిందనే ఆరోపణలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసం భూ విధానాలను తారుమారు చేసిన చరిత్ర చాలా మందికి చేదు అనుభవాన్ని మిగిల్చిందనడంలో సందేహాలు అక్కర్లేదు. అలాంటి వివాదాలు, విధానాలే ప్రస్తుతం మోదీ ప్రభుత్వం చేపట్టిన ఈ తాజా సంస్కరణల డిమాండ్‌కు మరింత ఆజ్యం పోసింది. వక్ఫ్‌లో మహిళలు, బోహ్రాలు, అగాఖానీలు లేకపోవడం మరొక వివాదాస్పద అంశం. ఈ ఆస్తుల నిర్వహణను పర్యవేక్షిస్తున్న వక్ఫ్ బోర్డులు గానీ నిర్ణయాత్మక పాలకమండలిలో గానీ మహిళలు, బోహ్రాలు, అగాఖానీలకు చోటు కల్పించడానికి నిబంధనలు అనుమతించవు. ఈ నిబంధనలు వక్ఫ్ బోర్డుల సమగ్రత, సమర్థత, జవాబుదారీతనం, పారదర్శకతలో అనేక ప్రశ్నలను రేకెత్తిస్తాయి. ముస్లిం సమాజంలోని కీలక వర్గాల నుంచి ప్రాతినిధ్యం లేకపోవడం కూడా ప్రస్తుత వ్యవస్థలోని లోపాలకు నిదర్శనం. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ వక్ఫ్ సంస్కరణల పట్ల దేశవ్యాప్తంగా హిందూ ధార్మిక సంస్థల నుంచి భారీగా సానుకూల స్పందన లభించింది. వక్ఫ్ సవరణ బిల్లును ముందుకు తీసుకెళ్లాలని కోరుతూ ప్రభుత్వానికి లక్షలాదిమంది ఈమెయిల్స్ పంపించారు. వక్ఫ్ నిర్వహణలో జవాబుదారీతనం, పారదర్శకత కోసం పెరుగుతున్న డిమాండ్‌కు ఇవి అద్దం పట్టినట్టయింది. ముఖ్యంగా వక్ఫ్ భూముల దుర్వినియోగాన్ని అరికట్టాలని, పౌరులందరి హక్కులను కాపాడాలని హిందూ ధార్మిక సంస్థలు బలంగా కోరుతోన్నాయి. ఇప్పటివరకు ప్రభుత్వానికి 10,000 వరకు ఇమెయిల్‌లు వచ్చినట్లు తెలుస్తోంది. దేశంలో వక్ఫ్ సవరణలపై మొలకెత్తిన ఈ చర్చ దేశంలోని విస్తృత రాజకీయ, మతపరమైన ప్రగతికి ప్రతిబింబంగా చెప్పుకోవచ్చు. మోదీ ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణ బిల్లు వక్ఫ్ బోర్డుల అధికార దుర్వినియోగాన్ని అరికట్టడం, పారదర్శకతను పెంపొందించడం, ప్రజా ప్రయోజనాలను పరిరక్షించడం కోసం ఒక సాహసోపేతమైన చర్యగా అభినందిస్తోన్నారు. బిల్లుపై వ్యతిరేకత తీవ్రంగా ఉన్నప్పటికీ.. సంస్కరణలను తీసుకుని రావాల్సిన అవసరం ఉందనే వాదన ప్రజల్లో బలంగా ఉంది. ఇది ఎవరూ కాదనలేని సత్యం. దేశంలో నివసించే అన్ని వర్గాల వారికీ సమాన న్యాయాన్ని కల్పించడంలో బీజేపీ నిబద్ధతకు ఇది నిలువుటద్దం.

## బీజేపీకి మధ్య జరుగుతున్నాయి

దానిని అడ్డుకోవాలని బీజేపీ కృతనిశ్చయంతో ఉందని ఆయన ఉద్ఘాటించారు. బీజేపీ అభ్యర్థి షగన్ పరిహార్‌కు మద్దతు ఇవ్వాలని షా ఓటర్లను కోరారు, అలా చేయడం అభివృద్ధిని ప్రోత్సహించడమే కాకుండా పరిహార్ తండ్రితో సహా అమరవీరులను కూడా గౌరవించినట్లు అవుతుందని అన్నారు. "జమ్మూ కాశ్మీర్‌లో ఈ ఎన్నికలు స్పష్టంగా రెండు శక్తుల మధ్య జరుగుతున్నాయి. ఒకవైపు నేషనల్ కాన్ఫరెన్స్ మరియు కాంగ్రెస్, మరోవైపు బీజేపీ. ఇది బీజేపీ మరియు గాంధీ-అబ్దుల్లా కుటుంబాల మధ్య పోటీ. ఇద్దరికీ స్పష్టమైన అజెండాలు ఉన్నాయి" అని షా బహిరంగ ర్యాలీలో అన్నారు. 'ఒకే రాజ్యాంగం, ఒకే జెండా, ఒకే ప్రధాని' అనే ప్రేమ్‌నాథ్ డోగ్రా సిద్ధాంతానికి బీజేపీ కట్టుబడి ఉందని హోంమంత్రి పునరుద్ఘాటించారు. జమ్మూ కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగంగా ఉందని, ఈ హోదాను మార్చలేమని నిర్ద్వంద్వంగా పేర్కొన్నారు. బిజెపి అభ్యర్థి షగన్ పరిహార్‌కు ఓటు వేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పిన అమిత్ షా.. పరిహార్ గెలుపు కేవలం పురోగతిని మాత్రమే కాకుండా, పరిహార్ తండ్రితో సహా తమ ప్రాణాలను త్యాగం చేసిన వారికి నివాళి అని కూడా ఆయన అన్నారు. **అభివృద్ధి,పురోగతి :** సైద్ధాంతిక పోరాటాన్ని హైలైట్ చేస్తూ, కొన్ని వర్గాలు ఆర్టికల్ 370ని తిరిగి తీసుకురావాలని కోరుకుంటుండగా, బిజెపి దానికి వ్యతిరేకంగా గట్టిగా నిలుస్తుందని షా నొక్కి చెప్పారు. షగన్ పరిహార్‌కు మద్దతు ఇవ్వడం వల్ల జమ్మూ కాశ్మీర్‌లో అభివృద్ధి కొనసాగుతుందని ఆయన అన్నారు. భారత్‌లో విడదీయరాని భాగమైన జమ్మూ కాశ్మీర్ హోదాపై చర్చలు జరగవని షా తన ప్రసంగంలో స్పష్టం చేశారు. ఈ వాస్తవాన్ని ఏ శక్తి తిప్పికొట్టలేదని పునరుద్ఘాటించారు. జమ్మూ కాశ్మీర్‌లో ఎన్నికల నేపథ్యంలో ఆర్టికల్ 370 ప్రధాన చర్చగా ఉంది. ఎవరు ఎన్నికల ప్రసంగం చేసినా కచ్చితంగా ఆర్టికల్ 370 రద్దు యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తుండగా.. ఇంకొందరు అది ఎందుకు ఉండాలనేదానిపై తమ వాదనను వినిపిస్తున్నారు. ఈ ఎన్నికలు జమ్మూ కాశ్మీర్ భవిష్యత్తు కోసం రెండు విభిన్న దృక్పథాల మధ్య జరుగుతున్నవనే అభిప్రాయం ఉంది.జాతీయ ఐక్యతతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం భారతదేశం అంతటా ప్రాంతీయ ఎన్నికలలో యొక్క విస్తృత వ్యూహాన్ని ప్రతిబింబిస్తుంది. అమిత్ షా ప్రసంగం ఈ ఇతివృత్తాలను పొందుపరిచింది, వీటి కోసం తమ జీవితాలను అర్పించిన వారికి నివాళులు అర్పిస్తూ ప్రగతిని ఎన్నుకోవాలని ఓటర్లను కోరారు.

## ఇబ్బందులు

పల్లెలో స్టాక్ పాయింట్లు మాత్రమే ఇసుక తీసుకోవడానికి అవకాశం ఉంది. బైరెడ్డిపల్లి క్రాస్ డిపో లో వారం రోజులకు ఇసుక పూర్తిగా ఖాళీ అయ్యింది. కుప్పంలో స్థానిక చెరువుల్లో మట్టిని టిసి కృత్తిమ ఇసుకను తయారుచేసి భారీ మొత్తంలో డబ్బులు సంపాదిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి నాణ్యతలేని ట్రాక్టర్ ఇసుక రూ. 4,000 నుంచి రూ. 5, 000 వసూలు చేసి ఆ ఇసుకను విక్రయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. సీఎం చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో అక్రమ ఇసుక వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలంటే పలమనేరు, కుప్పం, పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గాల సమీపంలో మరో ఇసుక రీచ్ పాయింట్ ఏర్పాటు చేయాలని ప్రజల మనవి చేస్తున్నారు.

వైసీపీని ప్రజలు క్షమించరు, ఆ పార్టీ నాయకులను దేవుడు కూడా కాపాడలేడు, ఆనం

ఆంధ్రప్రదేశ్ ప్రజలపై వైసీపీ నాయకులకు ఎలాంటి ప్రేమాభిమానాలు, సానుభూతి లేదని, ఐదు సంవత్సరాలు పాలించిన ఆ పార్టీ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారని, వరద బాధితులకు సహాయం చెయ్యడానికి ఆ పార్టీ నాయకులకు కనీసం చేతులు కూడా రావడం లేదని, వైసీపీ నాయకులను ప్రజలు క్షమించరని ఆంధ్రప్రదేశ్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మండిపడ్డారు. నారా లోకేష్ సంచలన నిర్ణయం, రాజకీయాలకు బ్రేక్ వేస్తానని క్లారిటీ, అంతే కథ తిరుమలలో శ్రీవారిని దర్శనం చేసుకున్న తర్వాత మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రమ, పట్టుదలతో పని చేశారని, సాటి మంత్రులు, అధికారులు కష్టపడి పని చేయడం వల్లనే విజయవాడలో ఇంత త్వరగా సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకి ఇప్పుడు ఎలాంటి కష్టం వచ్చినా తన అనుభవంతో ఆదుకోవడానికి చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉంటారని మరోసారి రుజువు చేశారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. భారీ వర్షాలు, వరదల కారణంగా విజయవాడ ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే స్వార్థ రాజకీయాల కోసం వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వంపైన ఆరోపణలు చేస్తున్నారు తప్పా ఆ ప్రాంతంలోని ప్రజలను ఆదుకోవడానికి ఏమాత్రం ఆసక్తి చూపించలేదని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆరోపించారు. విజయవాడ కూడా ఆంధ్రప్రదేశ్ లోనే ఉందని, ఐదు సంవత్సరాల పాలించడానికి అధికారం ఇచ్చిన ప్రజలకి, విజయవాడ నగర ప్రజలకు ఏం న్యాయం చేశాము అని వైసీపీ నాయకులు బహిరంగంగా చెప్పాలని ఆనం రామనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. మాజీ ఐజీపై చర్యలు, జగన్ భజన చేసిన అధికారుల లిస్టులో రామకృష్ణ, కృష్ణ...కృష్ణ ! గత వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖను బ్రష్టు పట్టించారని, పంచాయతీరాజ్ వ్యవస్థని వైసీపీ నాయకులు నాశనం చేశారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆరోపించారు. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కల్యాణ్ కేవలం వంద రోజుల్లో పంచాయతీరాజ్ వ్యవస్థని సరి చేశారని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ప్రాంత ప్రజలు సంతోషంగా ఉంటున్నారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ ని శ్రీ వెంకటేశ్వర చల్లగా ఆశీర్వదించాలని, వారు ఎప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని, ఇద్దరూ ఇంకా పదికాలాలపాటు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సేవ చేయడానికి ఆ దేవుడు శక్తిని ప్రసాదించాలని దేవుడిని కోరుకున్నానని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం విచారణ జరిపిస్తుందని, తప్పు చేసిన వారిని ఆ భగవంతుడు కూడా కాపాడలేడని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని మనస్ఫూర్తిగా కోరుకున్నానని ఆంధ్రప్రదేశ్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు.

## జగన్‌పై నారా లోకేష్ సెటైర్లు

శాఖ గురించి మాట్లాడడం వినడానికే వింతగా ఉందని మంత్రి నారా లోకేష్ వ్యంగంగా అన్నారు. ఉపాధ్యాయులకు ఎటువంటి శిక్షణ ఇవ్వకుండా సీబీఎస్ఈ విధానంలో పరీక్షలు రాయడానికి అవసరమైన సామర్థ్య పెంపు లేకుండానే జగన్ నిర్ణయాలు తీసుకున్నారని నారా లోకేష్ ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో సీబీఎస్ఈ పరీక్షలు రాయించడానికి అంగీకరించిన అప్పటి జగన్ ప్రభుత్వం వేలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిందని నారా లోకేష్ ఆరోపించారు. కనీస అవగాహన లేకుండా అప్పుడు జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్లనే వెయ్యి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పాలిట శాపంగా మారిందని మంత్రి నారా లోకేష్ విరుచుకుపడ్డారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పరీక్ష విధానంలో మార్పులు తీసుకొస్తామని, ఆరవ తరగతి నుండి విద్యార్థులు సీబీఎస్ఈ పరీక్షలు రాయడానికి వారిని సిద్ధం చేస్తామని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎంత నిధులు ఖర్చు పెట్టడానికి అయినా చంద్రబాబు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రభుత్వ స్కూల్స్ విషయంలో తీసుకుంటున్న నిర్ణయాలపై మాజీ సీఎం జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## జనసేన నుంచి జానీ మాస్టర్

అవకాశాలు లేకుండా చేస్తున్నారని.. జానీ మాస్టర్ నుంచి ప్రాణహాని ఉన్నట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు హైదరాబాద్ లోని రాయదుర్గం పోలీసులు జానీ మాస్టర్ పై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఫిర్యాదును నార్సింగి పోలీసు స్టేషన్ కు బదిలీ చేశారు. దీంతో నార్సింగ్ పోలీసులు విచారణ చేపట్టారు. కాగా ఫిర్యాదు చేసిన యువతి 2017 నుంచి ఆయన వద్ద అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ గా పనిచేస్తోంది. కాగా జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు జానీ మాస్టర్ వీరాభిమాని. ఆ పార్టీ తరఫున ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆయనను స్టార్ క్యాంపెయినర్ గా నియమించారు. పలు నియోజకవర్గాల్లో జనసేన పార్టీ తరఫున జానీ మాస్టర్ ప్రచారం చేశారు. అంతేకాకుండా పిఠాపురంలో పవన్ కళ్యాణ్ తరఫున కూడా ప్రచారం నిర్వహించారు. తన సొంత నియోజకవర్గమైన నెల్లూరు నుంచి సీటును ఆశించినా పవన్ సీటు ఇవ్వలేదు. తరచూ పవన్ పైన, మెగా ఫ్యామిలీపైన పలు వేదికలపై జానీ మాస్టర్ ప్రశంసల వర్షం కురిపిస్తుంటారు. యువతి ఆరోపణల నేపథ్యంలో జానీ మాస్టర్ పై జనసేన పార్టీ చర్యలకు దిగింది. ఆయనను పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది. తక్షణమే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని పేర్కొంది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ లో ఆయనపై ఫిర్యాదు దాఖలైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. అయితే జానీ మాస్టర్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదు. జానీ మాస్టర్‌పై ఓ యువతి లైంగిక ఆరోపణలు చేయడం అటు సినీ ఇండస్ట్రీలో.. ఇటు రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. కాగా ఇటీవల బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో జానీ మాస్టర్ కూడా పాల్గొన్నట్టు వార్తలు వచ్చాయి. అయితే అవి అధికారికంగా నిరూపణ కాలేదు

## మమతా బెనర్జీ

జరుపుతూనే ఉంది. తాజాగా సోమవారం సాయంత్రం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ఐదోసారి సమావేశానికి ఆహ్వానించారు. దీంతో జూనియర్ డాక్టర్లు మమతా బెనర్జీ ఇంటికి చేరుకున్నారు. సమావేశాన్ని లైవ్ స్ట్రీమింగ్ లేదా వీడియో తీయాలని జూనియర్ వైద్యులు పట్టుబడుతున్నారు. సమావేశాన్నిరికార్డ్ చేయడానికి అనుమతిస్తే చర్చలు జరపడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. లైవ్ స్ట్రీమింగ్ డిమాండ్‌ను ఇప్పటివరకు తిరస్కరించిన రాష్ట్ర ప్రభుత్వం.. మీటింగ్ మినిట్స్‌ను వైద్యులతో పంచుకోవడానికి అంగీకరించింది. లైవ్ స్ట్రీమింగ్‌పై భిన్నాభిప్రాయాల కారణంగా గత సమావేశంలో ఎలాంటి చర్చలు లేకుండానే ముగిశాయి. దీంతో సీఎం మమతా బెనర్జీ ఐదోసారి జూనియర్ వైద్యులను చర్చలకు ఆహ్వానించింది. ప్రభుత్వం తరఫున ఛీఫ్ సెక్రటరీ జూనియర్ డాక్టర్లకు లేఖ రాశారు. %ఎఅఖుఝుఝు ×ఎవతీంఅశీఅ%: వినాయకుడి నిమజ్జనం చూసేందుకు వెళ్తున్నారా.. అయితే ఇవి తెలుసుకోండి..! "గౌరవనీయులైన ముఖ్యమంత్రి, మీ ప్రతినిధుల మధ్య సమావేశం కోసం మేము మిమ్మల్ని ఆహ్వానించడం ఇది ఐదోసారి, చివరిసారి. గౌరవనీయ ముఖ్యమంత్రితో సమావేశానికి మిమ్మల్ని మరోసారి ఆహ్వానిస్తున్నాము. ఆమె కాళీఘాట్ నివాసంలో ఓపెన్ మైండ్‌తో చర్చలు జరుపుతాం" అని బెంగాల్ చీఫ్ సెక్రటరీ మనోజ్ పంత్ వైద్యులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. సెప్టెంబర్ 14న ఆమె కాళీఘాట్ నివాసంలో ముఖ్యమంత్రిని కలిసిన అదే వైద్యుల బృందాన్ని ప్రభుత్వం ఆహ్వానించింది. వారిని సాయంత్రం 4.45 గంటలకు రావాలని కోరింది. ఆర్జీ కర్ ఆస్పత్రిలో 31 ఏళ్ల ట్రైనీ డాక్టర్‌పై జరిగిన దారుణమైన అత్యాచారం-హత్యకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలుపుతున్న వైద్యుల ప్రతినిధి బృందం సెప్టెంబర్ 14న మమతా బెనర్జీని ఆమె నివాసంలో కలిసిన సంగతి తెలిసిందే. అదే రోజు ఆమె స్వాస్థ్య భవన్ సమీపంలోని నిరసన ప్రదేశాన్ని ఆకస్మికంగా సందర్శించి, వారి డిమాండ్లను పరిష్కరిస్తామని డాక్టర్లకు హామీ ఇచ్చారు. ఈ సమావేశాన్ని ప్రత్యక్ష ప్రసారం చాయాలని వైద్యులు పట్టుబట్టడంతో నెల రోజుల పాటు ప్రతిష్టంభన కొనసాగింది.

## వైసీపీకి పెద్ద చిక్కు

పడుతున్న ప్రజానీకం కోసం ఈ విధంగా ఉదారతను చాటుకున్నారు అని అంతా అనుకున్నారు. అయితే రోజులు గడచినా జగన్ చేసిన ప్రకటన మేరకు ఆ కోటి రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ కి ఎందుకు ఇవ్వలేదు అన్నది ఒక చర్చగా బయల్దేరింది. సోషల్ మీడియాలో అయితే దాని మీద రామ రావణ యుద్ధమే జరిగిపోతోంది. వైసీపీని టార్గెట్ చేస్తూ టీడీపీ జనసేన క్యాడర్ అంతా ఎక్కడికి కోటి సారూ అని జగన్ మీద విమర్శలు చేస్తున్నారు. ఏపీని వరదలు కనీ వినీ ఎరగని తీరున వచ్చి అతలాకుతలం చేస్తున్న వేళ ఎందరో పెద్దలు ప్రముఖులు వ్యాపారస్థులు, అలాగే వివిధ రంగాలకు చెందిన వారు అంతా ప్రతీ రోజూ సీఎం రిలీఫ్ ఫండ్ కి తాము ప్రకటించిన మొత్తాలను చెక్కు రూపంలో ఇస్తున్నారు. మరి జగన్ చెక్కు ఎపుడూ అని కూడా గుచ్చి గుచ్చి ప్రశ్నిస్తున్నారు ఈ విధంగా వైసీపీ నేతలను కూడా ఎక్కడా విడవకుండా మీడియా ముఖంగానూ ప్రశ్నల వర్షం కురిపించేస్తున్నారు. దాని మీద సీనియర్ నేత మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అయితే తనదైన శైలిలో సమాధానం ఇచ్చేశారు. జగన్ ప్రకటించిన కోటి రూపాయలు అన్నది సీఈం రిలీఫ్ ఫండ్ కి ఇవ్వడానికి కాదు, మా పార్టీ తరఫున వరద బాధితులకు సహాయ సహకారాలు చేయడానికి అని ఆయన చెప్పేశారు. మాకు క్యాడర్ ఉంది. పార్టీ ఉంది. అందువల్ల మేము ఆ మొత్తాన్ని ప్రజలకే నేరుగా వివిధ అవసరాల నిమిత్తం వెచ్చిస్తామని బొత్స అంటున్నారు. అంతే కాదు జగన్ ఇప్పటికే కోటి రూపాయలు సాయం అందించారని, అంతే కాదు మరో పది లక్షల రూపాయలు కూడా లేటెస్ట్ గా ఇచ్చారని బొత్స లెక్కలు చెప్పారు. మేము సీఎం రిలీఫ్ ఫండ్ కి నేరుగా చెక్కు ఇవ్వమని కూడా తెగేసి చెప్పారు. మా క్యాడర్ తో మా పార్టీ ద్వారానే ప్రజలకు మేము చేయాల్సిన సాయం చేస్తామని ఆదుకుంటామని బొత్స చెప్పడం విశేషం. సహాయ చర్యలను సొంతంగా నిర్వహించేందుకు తగిన సిబ్బంది సైన్యం మాకూ ఉన్నారని బొత్స సమర్ధించుకునే మాట్లాడారు. అంతే కాదు జగన్ ప్రకటించిన కోటి రూపాయల సాయం ఇప్పటికే వరద బాధితులకు అందిందని ఆయన చెప్పారు. గత రెండు వారాలుగా వైసీపీ బాధిత ప్రజలకు ఆహారం, పాలు నీరు నిత్యావసరాలు ఇలా అన్నీ వైసీపీ పంపిణీ చేసిందని కూడా బొత్స చెప్పారు. ఈ విధంగా వైసీపీ సహాయం చేస్తోంది అని బొత్స సుదీర్ఘ వివరణే ఇచ్చారు. దీనిని బట్టి చూస్తే ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఎవరైనా సీఎంఆర్ఎఫ్‌కు విరాళాలు ఇవ్వడం ఒక ప్రామాణిక పద్ధతిగా ఇంతకాలం ఉందని వైసీపీ మాత్రం దానికి భిన్నంగా తనదైన విధానం ఎన్నుకుందని అంటున్నారు. అయితే సీఎం రిలీఫ్ ఫండ్ అంటూ అధికార పక్షానికి విపక్షాలు ఎపుడూ చెక్కులు ఇచ్చిన దాఖలాలు కూడా లేవు అని అంటున్నారు. గతంలో తెలుగుదేశం కూడా తన మానాన సహాయ కార్యక్రమాలు చేస్తూ పోయింది. ఇపుడు వైసీపీ కూడా అంతే అని అంటున్నారు. అయితే వరద బాధితులకు సహాయం విషయంలో మైలేజ్ కోసం కూడా ఇలా రాజకీయ పార్టీలు చేస్తున్నాయని అంటున్నారు. ఏది ఏమైనా వైసీపీ అధినేత జగన్ కోటి విరాళం ప్రకటించడమే ఇపుడు ఇంతటి వివాదానికి కారణమని అంటున్నారు. ఆయన ప్రకటించినా పార్టీ తరఫున చేస్తామని చెప్పి ఉంటే అది వేరేగా ఉండేదని కూడా అంటున్నారు.

## డాక్టర్. మురళీ.కే.దివి 15 కోట్ల సహాయం

కాకుండా రెండు రాష్ట్రాల్లోని వరద బాధితుల సహాయార్థం విరాళాలను అందించింది. ఉభయ రాష్ట్రాల ప్రభుత్వాలు ఈ విపత్కర సమయాల్లో ప్రజలకు అండగా నిలబడి తక్షణ సహాయక చర్యలు చేపట్టి పరిస్థితులను ఎంతో చాకచక్యంగా, అత్యంత సమర్థవంతంగా ఎదుర్కొని దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని, ఈ సమయంలో సామాజిక భాధ్యతగా దివీస్ తమవంతు సహకారంగా వరద సహాయక చర్యల కోసం రూ. 5 కోట్లు ఆంధ్రప్రదేశ్ రూ. 5 కోట్లు తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రులకు దివీస్ ల్యాబ్స్ సి.ఈ.ఓ. డాక్టర్ కిరణ్.ఎస్.దివి అందించారు. ఈ ఆందోళనకరమైన పరిస్థితిలో అందరూ కలిసి రావాలని ముంపు ప్రాంత వాసుల తక్షణ చర్యల కొరకు ప్రభుత్వాలకు మరింత చేయూతనివ్వాలని దివీస్ లేబొరేటరీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మురళీ కె. దివి అభిలాషించారు.

## ఆంధ్రప్రదేశ్‌లోనూ హైడ్రా!?

తెలిసిందే. పేదలు, ధనికులు అనే తేడా లేకుండా ఎవరి అక్రమ నిర్మాణాలు ఉన్నా హైడ్రా కూల్చివేస్తోంది. ఈ వ్యవస్థపై ఓవైపు ప్రశంసలు, మరోవైపు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లో కూడా హైడ్రాను ఏర్పాటు చేయాలని పర్యావరణవేత్తలు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా విజయవాడలో కొద్ది రోజుల క్రితం సంభవించిన వరదలకు అక్రమ నిర్మాణాలే కారణమని వాదనలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా బుడమేరు కాలువను ఆక్రమించి భారీ ఎత్తున నిర్మాణాలు చేపట్టడమే ఇంతటి విపత్తుకు కారణమైందని అంటున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో మాదిరిగానే ఏపీలోనూ కూటమి ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. దీనిపై తాజాగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. చెరువులు, వరద కాలువల్లో ఆక్రమణల తొలగింపునకు తెలంగాణలోని హైడ్రా తరహాలో రాష్ట్రంలోనూ ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైతే కొత్త చట్టం తీసుకొస్తామని నారాయణ తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నేతలు జలవనరులను ఆక్రమించారని ఆరోపించారు. భారీగా చేపట్టిన అక్రమ నిర్మాణాలతో వరద నీరు నివాస ప్రాంతాలను ముంచెత్తిందన్నారు. ఆక్రమ నిర్మాణాల తొలగింపుతోనే భవిష్యత్తులో విజయవాడ తరహా విపత్తులు రాష్ట్రంలో తిరిగి తలెత్తవని నారాయణ అభిప్రాయపడ్డారు. ఈ తరహా ఆక్రమణల విషయంలో ఏ పార్టీకి చెందిన వారైనా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. అయితే పేదలకు చెందిన నిర్మాణాల విషయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశాకే తొలగిస్తామని చెప్పారు. విజయవాడలో బుడమేరు వరదలు మానవ తప్పిదం కాదని.. గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని నారాయణ తీవ్ర విమర్శలు చేశారు. కొందరు స్వార్థంతో నీటి వనరులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాల కారణంగా లక్షలాది మంది ప్రజలు వరదలతో తీవ్రంగా నష్టపోతున్నారని నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని ఉపేక్షించబోమని హెచ్చరించారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో విజయవాడలో ముంపు సమస్య తలెత్తకుండా ప్రారంభించిన వరదనీటి ప్రవాహ ప్రాజెక్టు పనులను గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. అక్రమ నిర్మాణాలకు అండగా నిలిచిన అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. బుడమేరు పొంగటంతో విజయవాడలో మూడు రోడ్లకు దాదాపు 40 చోట్ల గండ్లు కొట్టాల్సి వచ్చిందని నారాయణ తెలిపారు. ముంపు నీటిని పంపింగ్ చేసి బయటకు పంపామన్నారు.

# ఎడిటర్ వాయిస్


## టాక్స్ టెర్రరిజం !

జీవిత, ఆరోగ్య బీమా పాలసీల ప్రీమియంలపై 18 శాతం జిఎస్‌టి విధించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం అత్యంత దుర్మార్గం. ఆపద వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం ఆ కష్టాన్ని సైతం ఖజానాను నింపుకోవడానికి మార్గంగా చూడటం అమానుషం! సొంత పార్టీ నుండే వ్యతిరేకత వ్యక్తమవుతున్నా, సీనియర్ నేతలే ఈ నిర్ణయాన్ని తప్పు పడుతున్నా మోడీ ప్రభుత్వం మాత్రం కష్టకాలంలోనూ ప్రజల మూలుగులను పీల్చి పిప్పి చేయాలనే భావిస్తోంది. అందుకే ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని టాక్స్ టెర్రరిజంగా అభివర్ణిస్తున్నాయి. జిఎస్‌టిలో వివిధ వస్తువులు, సేవలపై సున్నా నుండి గరిష్టంగా 28 శాతం వరకు పన్నులు విధించవచ్చు. ఈ పట్టికలో చివరి నుండి రెండవ స్థానంలో ఉన్న 18 శాతం జిఎస్‌టిని బీమాపై పాలసీలపై విధిస్తున్న కేంద్రం బంగారంపై మూడు శాతం, వజ్రాలపై 0.25 శాతం మాత్రమే పన్ను వసూలు చేస్తుండటం గమనార్హం. కొన్ని సంవత్సరాలుగా బీమా కంపెనీలు రకరకాల కారణాలు చెబుతూ ప్రీమియం మొత్తాలను ఇష్టా రాజ్యంగా పెంచుతున్నాయి. ఈ పెంపును నియంత్రించే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేయలేదు. రెండు సంవత్సరాల క్రితం 22 సంవత్సరాలున్న ఒక వ్యక్తి ఐదు లక్షల రూపాయల బీమా మొత్తానికి పది వేల రూపాయలు ప్రీమియంగా చెల్లించే పరిస్థితి ఉంటే, ఈ ఏడాది ఆ ప్రీమియం 15 వేల రూపాయలకు చేరింది. ఇదే తలకు మించిన భారంగా మారుతుండటంతో అనేక మంది తమ పాలసీలను రద్దు చేసుకుంటున్నారు. ఇప్పుడు 18 శాతం జిఎస్‌టి విధించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో ఈ సంఖ్య మరింత పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అదే జరిగితే, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడం ఎలా ఉన్నప్పటికీ రోగగ్రస్థ దేశంగా మారే ప్రమాదం ఉంది. నయా ఉదారవాద విధానాలు అమలు చేస్తున్న పాలక వర్గాలు ఒక వ్యూహం ప్రకారం దేశ వ్యాప్తంగా ప్రభుత్వ వైద్య వ్యవస్థను నిర్వీర్యం చేశాయి. వైద్య సేవల కోసం ప్రైవేటు రంగంపై ఆధారపడక తప్పని స్థితిని సామాన్యులకు కల్పించాయి. ప్రైవేటు రంగానికి లాభాల లెక్కలే కీలకం కావడంతో వైద్యం సాధారణ ప్రజలకు అందని ద్రాక్షగా మారింది. ప్రభుత్వ వైద్య రంగాన్ని తిరిగి పట్టాలెక్కిస్తామంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాటలు చెబుతున్నప్పటికీ ఆచరణలో అవి అమలుకు నోచుకోవడం లేదు. ఈ పరిస్థితే వైద్య రంగంలో బీమా ఆవశ్యకతను పెంచాయి. ఈ ఏడాది ప్రారంభంలో దేశంలోని నాలుగు రాష్ట్రాల్లో లండన్ స్కూల్ ఆఫ్ హైజిన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్ సంస్థ టి.బి రోగులపై ఒక సర్వే నిర్వహించగా 30 నుండి 61 శాతం మంది ఆర్థిక సమస్యల కారణంగా పూర్తి స్థాయిలో చికిత్సను తీసుకోలేకపోయా రని తేలింది. వీరికి ఆరోగ్య బీమా ఉండి ఉంటే పరిస్థితి మెరుగ్గా ఉండేదని ఆ సంస్థ పేర్కొంది. ఆరోగ్యశ్రీ వంటి ప్రభుత్వ పథకాలు అనేక రాష్ట్రాల్లో అమలవుతున్నప్పటికీ దేశ వ్యాప్తంగా 2021 గణాంకాల ప్రకారం 40 కోట్ల మంది ఎటువంటి ఆరోగ్య బీమా లేకుండా ఉన్నారు. మరోవైపు ప్రభుత్వ బీమా పథకాలకు నిధుల కొరత వెంటాడుతుండటంతో అనేక రాష్ట్రాల్లో కార్పొరేట్ ఆస్పత్రులు వైద్య సేవలను నిరాకరిస్తున్నాయి. తాజా గణాంకాల ప్రకారం నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ బారిన పడి దేశంలో ఏటా 58 లక్షల మంది మృత్యువాత పడుతున్నారు. మెర్సర్ మార్ష్ బెనిఫిట్స్ (ఎమ్‌ఎమ్‌బి) హెల్త్ ట్రెండ్స్ నివేదిక ప్రకారం ఆసియా ఖండంలోని మెడికల్ క్లయిమ్‌లలో 55 శాతం క్యాన్సర్, 43 శాతం రక్తప్రసరణ వ్యవస్థ ఆధారిత వ్యాధులు ఉంటున్నాయి. మన దేశంలోనూ దాదాపుగా ఇదే పరిస్థితి నెలకొంది. జీవన శైలిలో మార్పులు, పెరుగుతున్న ఆరోగ్య సంరక్షణ ఖర్చుల కారణంగా ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలను కొనుగోలు చేయడం తప్పనిసరి అవసరంగా మారింది. ఒక్క ఆరోగ్య బీమా ప్రీమియంల పైనే ప్రభుత్వానికి గత ఆర్థిక సంవత్సరంలో 8,263 కోట్ల రూపాయలు వసూలైం దని కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్ సభలో తెలిపారు. అది చాలద న్నట్లు మరింతగా ప్రజల నుండి వసూళ్ళు చేయాలని కేంద్రం భావిస్తోంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# 'ఉక్కు' ఉసురు తీస్తారా?



విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలోని బ్లాస్ట్ ఫర్నేస్–3 ను మూసివేయడం 'ఉక్కు' ఊపిరి తీసే కుట్రగా స్పష్టమవుతోంది. గడచిన మార్చి నెలలోనే బ్లాస్ట్ ఫర్నేస్–1ను మూసివేసిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కోకింగ్ కోల్ కొరతగా ఉందనీ, వర్కింగ్ క్యాపిటల్ సమస్య ఉందన్న సాకుతో మరో ఫర్నేస్ మూసేయడం కుట్ర పూరితమే! కేవలం ఒక్క ఫర్నేస్ మాత్రమే ప్రస్తుతం పని చేస్తోంది. అది కూడా ఎన్ని రోజులు నడుస్తుందో చెప్పలేని పరిస్థితి. ప్రస్తుతం ఉన్న కోకింగ్ కోల్ నిల్వలు ఐదారు రోజులకు మాత్రమే సరిపోతాయనీ, కొత్తగా సరుకు రానట్లయితే ఆ ఫర్నేస్ కూడా మూసేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని కార్మికులు బెంగటిల్లుతున్నారు. విశాఖ స్టీల్ ప్లాంటు 1982లో ఉత్పత్తి ప్రారంభించిన తరువాత ఎన్నడూ ఇలాంటి దుస్థితి తలెత్తలేదు. ప్రతి రోజూ మూడు ఫర్నేస్‌ల నుండి 20 వేల టన్నుల లిక్విడ్ స్టీల్ ఉత్పత్తికి 14 వేల టన్నుల కోకింగ్ కోల్ అవసరమనీ, సాధారణంగా 45 రోజులకు సరిపడా అంటే సుమారు 6.3 లక్షల టన్నులు నిల్వ చేసుకోవాలనీ అధికారులంటున్నారు. అలాంటిది ప్రస్తుతం 20 వేల టన్నుల కోకింగ్ కోల్ ఉన్నందున ఒక్కొక్కటిగా ఫర్నేస్‌లను మూసివేస్తున్నారు. మరోవైపున అదానీ యాజమాన్యంలోని గంగవరం పోర్టు కూడా స్టీల్ ప్లాంట్ ఎగుమతి దిగుమతుల్లో కిరికిరి పెట్టి మరిన్ని ఇబ్బందులకు కారణమవుతోంది. ఇటీవల రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు మాత్రమే చాలా పరిమితమైన పరిమాణంలో ముడి సరుకును రవాణా చేసింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ప్రభుత్వ వాటాలు అమ్మేసి ప్రైవేటుకు అప్పగిస్తామని కేంద్ర ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణ శాఖ (దీపమ్) కార్యదర్శి ప్రకటన వెలువడినప్పటి నుండి గడచిన మూడున్నరేళ్లకు పైగా ఉక్కు కార్మికులు నిలకడగా పోరాటం చేస్తున్నారు. విశాఖ, ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలతోబాటు యావత్ రాష్ట్రంలోనూ వివిధ రూపాల్లో ఆందోళనలు జరిగాయి. సరిగ్గా రెండు నెలల క్రితం విశాఖ విచ్చేసిన కేంద్ర ఉక్కు శాఖామాత్యులు హెచ్‌డి కుమారస్వామి ప్లాంటు ప్రైవేటీకరణ జరగబోదని ఒకవైపున అంటూనే ప్రధాని అనుమతి లేనిదే ఆ మాట చెప్పే పూర్తి అధికారం తనకు లేదంటూ అశ్వత్థామ హత: కుంజర: అన్న రీతిలో మాట్లాడి వెళ్లారు. ఈ రెండు నెలల్లో ప్లాంటు పురోభివృద్ధికి చర్యలు లేవు సరికదా ఉద్యోగులు, కార్మికుల జీతాలు చెల్లింపునకు కూడా ఇబ్బందులు పెడుతున్నారు. ఉత్పత్తిని కునారిల్లజేస్తున్నారు. ఉక్కు ప్రైవేటీకరణ ప్రతిపాదనకు నిరసనగా ఈ నెల పదో తేదీన రాష్ట్ర వ్యాపిత ధర్నాల్లో కార్మిక వర్గానికి తోడుగా రైతులు, వ్యవసాయ కార్మికులు కూడా పాల్గొన్నారు. ఇలా విశాఖతోపాటు రాష్ట్రంలోనూ ఆందోళనలు సాగుతున్న నేపథ్యంలో ప్లాంటు ప్రైవేటీకరణకు పాలకులు సాహసించలేక ముడి సరుకు చాలదనీ, వర్కింగ్ క్యాపిటల్ లేదనీ సాకులు చెప్పి ఉక్కు కర్మాగారం ఉసురు తియ్యాలని చూస్తున్నారు. అలా అయితే ప్రైవేటుకు ఇవ్వడం తేలికవుతుందని కార్పొరేట్– మతతత్వ కూటమి సర్కారు ఎత్తుగడలా ఉంది. కేంద్ర ప్రభుత్వ కుట్రలను వమ్ముచేసి అశేష త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటుపరం కాకుండా కాపాడుకోవడం రాష్ట్ర ప్రజల ముందున్న తక్షణ కర్తవ్యం. అది రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత కూడా! విశాఖ ఉక్కు మూడు ఫర్నేసులూ పని చేసేలా తగినంత కోకింగ్ కోల్ కేటాయింపులు సాధించాలి. దీర్ఘ కాలంగా పెండింగ్‌లోనున్న, ప్లాంటు మనుగడకు కీలకమైన సొంత ముడి ఇనుము గనులను కేటాయింపజేయాలి. ఉద్యోగులు, కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించడంతో సహా వర్కింగ్ క్యాపిటల్ తదితర సమస్యలనూ పరిష్కరించాలి. కేంద్రంలో టిడిపి మద్దతుపైనే ఆధారపడి ఎన్‌డిఎ సర్కారు మనుగడ సాగుతున్నందున దానిపై ఒత్తిడి తెచ్చి ఉక్కు ప్రైవేటీకరణను ఉపసంహరింపజేయడం తెలుగుదేశం పార్టీ విధ్యుక్త ధర్మం. రాష్ట్ర ప్రభుత్వం, ప్రధానంగా ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించడం అవసరం.



### మాలలు ఏకమవ్వాల్సిన అవసరం

## ఎంతైనా ఉంది

**భద్రాచలం , విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రస్తుత పరిస్థితుల్లో మాలలు అంతా ఏకమవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాలమహానాడు భద్రాద్రి జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక ఆదర్శ నగర్ కాలనీలో మాలమహానాడు పట్టణ అధ్యక్షుడు దేగల శివ అధ్యక్షతన సోమవారం కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాలమహానాడు భద్రాద్రి జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆదర్శ నగర్ కాలనీలో మాలమహా నాడు సమావేశం నిర్వహించడం ఆనందంగా ఉందని, మన మాలల ఐకమత్యం కొరకు భద్రాచలంలోని అన్ని కాలనీల్లో నియోజకవర్గ స్థాయిలో విస్తృతంగా సమావేశాలు ఏర్పాటు చేసి, జిల్లా హెడ్ క్వార్టర్ లో త్వరలోనే భారీ జన సమీకరణతో మాలల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కొన్ని రాజకీయ అగ్ర కులాల వారు మాలలను చిన్న చూపు చూస్తున్నారని , రాబోవు రోజుల్లో వారికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అనంతరం ముంపు మండలాల మాలమహానాడు ఇంచార్జ్ దేగల వంశీ మాట్లాడుతూ కొన్ని రాజకీయ అగ్ర కులాల వారు మాలలను అణిచివేసే కుట్ర చేస్తున్నారని కాబట్టి మనమందరం ఏకమవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రాబోవు రోజుల్లో అనేక కార్యక్రమాలు చేపట్టి మన మాలల సమస్యలను తీర్చడానికి మాలమహానాడు అండగా ఉంటుందని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ నగర్ కాలనీ మాలమహానాడు మహిళా నాయకురాలు తుమ్మల రాణి, దేగల వెంకటమ్మ, దాసరి సామ్రాజ్యం, పల్లంటి లక్ష్మి, రాయిపూడి లక్ష్మి, మద్దెల నాగమణి, అల్లాడి సుధ, జయ, సునీత, కమిటీ మెంబర్లు బట్టు కుమార్, అల్లాడి వెంకటేశ్వర్లు, సంతోష్, తుమ్మల కృష్ణ, బొరుగడ్డ గోపి, సారంగి అర్జున్, దాసరి భాస్కరరావు, బట్టు ఎడ్విన్, అల్లాడి బాలరాజు, దేగల వెంకటేశ్వర్లు, సతీష్, నందిబాబు తదితరులు పాల్గొన్నారు.

### మైనర్ బాలికకు న్యాయం చేసి పెద్దన్నగా

## నిలబడ్డా బర్రేకొండబాబు

తల్లిదండ్రుల ఆస్తి వారసత్వంగా ఆమెకు దక్కేలా చర్యలు

సింహాచలనగర్ లోని ఇల్లు, ఇంటి పట్టా స్వాధీనపరిచిన కొండబాబు

కుటుంబీకులు కొండబాబుకు కృతజ్ఞతలు : స్థానిక ప్రజలు బర్రెకు అభినందనలు







**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తల్లిదండ్రులు చనిపోవడంతో అమ్మమ్మ, తాతయ్య సంరక్షణలో ఉంటున్న మైనర్ బాలికకు తల్లిదండ్రులకు చెందిన ఇల్లు,ఆస్తి పత్రాలు దక్కేలా చేయడంలో పెద్ద అన్న పాత్రను పోషించిన రాజమండ్రి నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రే కొండబాబు సఫలం అయ్యారు. కొండబాబు నిర్ణయం స్థానికులకు,బంధువులకు ఆమోదయోగ్యమైంది. వివరాల్లోకి వెళితే సింహాచలనగర్ శివాలయం సమీపవీధిలో ఉన్న ఆ ఇంటిలో కొంతకాలంగా వేరే వారు ఉంటున్నారు. తమ మనవరాలికి న్యాయం చేయాలని బాలిక తాతయ్య, అమ్మమ్మ,పిన్ని కొండబాబును కోరడంతో సోమవారం అక్కడికి వెళ్ళిన కొండబాబు ఆఇంట్లో ఉన్నవారిని ఖాళీ చేయించి బీసీ వర్గానికి చెందిన బాలిక విత్తనాల గీతా శైలు (శెట్టిబలిజ)కు ఇంటిపట్టా ఒరిజనల్ డాక్యుమెంటును, ఇంటి తాళం చెవులను అందించారు. ఈ సందర్భంగా కొండబాబు మీడియాతో మాట్లాడుతూ 2004లో తాను స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా ఉన్న సమయంలో వికలాంగుడైన విత్తనాల నాగేశ్వరరావుకు ఈ ఇంటి పట్టాను అతని భార్య విత్తనాల అనంతలక్ష్మి పేరున ఇచ్చామని గుర్తు చేశారు. అక్కడ ఇల్లు కూడా కట్టించి ఇచ్చామని 2012 లో గీతాశైలు పుట్టిందని చెప్పారు. తర్వాత కాలంలో తల్లిదండ్రులు ఇరువురు మృతి చెందడంతో గీతాశైలు అమ్మమ్మ చిట్టూరి మహాలక్ష్మి, తాతయ్య చిట్టూరి పుల్లయ్య సంరక్షణలో నర్సిపూడిలో ఉండి చదువుకుంటోంది ప్రస్తుతం ఆమె వయసు 12 సౌవత్సరాలు. ఏడో తరగతి చదువుతోందని కొండబాబు తెలిపారు. అయితే ఆ ఇంట్లో ఆమె నాన్న తరుపు బంధువులు ఉంటున్నారని వివరించారు. తల్లిదండ్రుల అస్తి న్యాయంగా, వారసత్వంగా ఆ బాలికకు చెందాల్సి ఉన్నందున ఆ ఇంట్లో వారిని ఖాళీ చేయించి గీతాశైలుకి ఇంటిని స్వాధీన పరిచామని కొండబాబు చెప్పారు. ఇకపై ఎవరైనా ఆఇంటి జోలికివస్తే ఉపేక్షించేది లేదన్నారు బాలికకు న్యాయం చేసిన కొండబాబును స్థానికులు బత్తి ఏడుకొండలు,నక్కా కృష్ణమ్మ,కృష్ణ,కుమార్ తదితరులంతా అభినందించారు. గీతా శైలు తాతయ్య, అమ్మమ్మ, పిన్ని కొండబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

### వరద బాధితులకు సహాయం

## మానవతా దృక్పథం

ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)

రూ. లక్ష చొప్పున చెక్కులు అందించిన గన్ని, సువిశేషపురం రక్షణాలయం



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** వరద బాధితులకు ఆర్థికంగానూ..ఇతర రూపాల్లోనూ సహాయ సహకారాలు అందించి ప్రతి ఒక్కరూ తమ మానవతా దృక్పథాన్ని చాటుకుంటున్నారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థ ముఖ్యమంత్రి సహాయ నిధికి రాజమండ్రిలోని సువిశేషపురం రక్షణాలయం సభ్యులు సమకూర్చిన రూ. లక్ష చెక్కును తిలక్ రోడ్డులోని నగర టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు అందచేశారు. అలాగే టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ కూడా విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు రూ. లక్ష చెక్కు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులకు ఎవరికి తోచిన సహాయం వారు అందిస్తున్నారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అద్దేపల్లి మాధవి ఓం శాంతి వారు రూ. లక్ష, జాంపేట దేవాంగ సంక్షేమ సంఘం వారు రూ. 34,505/–, సీనియర్ సిటిజన్ మేకా పాపారావు రూ. 10,000/%–% ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సువిశేషపురం రక్షణాలయం, సెయింట్ జాన్ పారిస్ సభ్యులు రెవరెండ్ మార్టిన్ లూథర్, జంగం సుబ్బారావు, తలారి రత్నరాజు, డి భూషణరావు, రాచపల్లి ప్రసాద్, ఆర్ శ్యామ్ సుధాకర్, ఆర్ విజయకుమార్, వాసా వర్జిల్, రాచపల్లి మాణిక్యాలరావు, జి సంపత్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి కల్యాణం



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక 23వ వార్డు నందివాడవారి వీధిలో వజ్రగణపతి ఆలయం శ్రీలక్ష్మి గణపతి నవరాత్రి ఉత్సవాలు,శ్రీ సాయి గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ 23 వ వార్షికోత్సవంలో భాగంగా పేరూరి సూర్యనారాయణ,అమ్మాజీ దంపతులచే శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కల్యాణం అంగరంగవైభవంగా జరిగింది. భక్తులు భారీగా హాజరై కల్యాణాన్ని తిలకించి పులకించారు. అనంతరం పురోహితులు బోడెం నాగ సత్య రవికుమార్ శర్మ స్వామివారికి ఏకాదశ హారతులు ఇచ్చారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా హేమలత ఆధ్వర్యంలో జయరామ్ దిగ్విజయరామ హరే శ్రీనివాస భజనమండలి వారిచే భక్తిగీతాలతో భజన కార్యక్రమం నిర్వహించారు. పూజాకార్యక్రమం,గానామృతం భక్తులను పరవశింపచేసింది. కార్యక్రమంలో శ్రీసాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు చందాసత్రం మాజీ చైర్మన్,మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ,పొత్తూరు యతిరాజ్ సంపత్ కుమార్, సరిదే ధన వెంకటేశ్వరరావు కనమర్లపూడి చంద్రకాంత్ మారడుగుల సుబ్బయ్య పేరూరి మహేంద్రనాథ్, వానపల్లి మురళీకృష్ణ నంబూరి కృష్ణ చైతన్య సోమిశెట్టి భీమేశ్వరరావు జ్యోతిరామ్ విఠల్ మోరే, సూర్యకుమారి,ఆషా,సుమ, రేణుక,వెంకట నాగ హిమబిందు, రజని,సత్య అనంతలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## 1975-80 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** చదువులమ్మ చెట్టు నీడలో 45 ఏళ్ళ క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు ఆత్మీయంగా కలుసుకుని ఆనాటి సరదాలను, సంతోషాలను, చేసిన అల్లరిని గుర్తు చేసుకుని హాయిగా నవ్వుకున్నారు. మళ్ళీ తమ బాల్యంలోకి వెళ్ళిపోయారు. రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 1975 నుంచి 80 వరకు చదివిన, పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక అపూరూపంగా మిగిలింది. ఈ ఆత్మీయ సమ్మేళనలో 1980 సంవత్సరంలో పదో తరగతి పాసైన విద్యార్థులు అందరూ కలిసి అరేయ్, ఒరేయ్ అను కుంటూ, ఉత్సాహంగా గడిపారు. ట్రైనింగ్ కాలేజీలో ఆవరణలో ఉన్న ఈ పాఠశాల పూర్వ విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం జరిపారు. ఆ సమయంలో వారికి పాఠాలు చెప్పిన ఉపాధ్యా యులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి, వారు కూడా ఎంతో ఉత్సాహంగా ఆనందంగా పూర్వ విద్యార్థులతో గడిపారు. పూర్వ ఉపాధ్యా యులను ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్లు తరగతులకు 1975–80 బ్యాచ్ విద్యార్థులు రూ. 50వేలు విరాళంగా అందచేశారు. ఇమ్మిడి ప్రసాద్, సి. హెచ్. రామకృష్ణ, బోడ కిషోర్, గండేపూడి శ్రీనివాస్, ముత్తంగి వేణుగోపాల్ కార్యక్రమానికి సారథ్యం వహించారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం/ సెప్టెంబర్/17/2024

www.viswamvoice.com




# మెరుగైన రహదారులు నిర్మిస్తాం

**ప్రజల సౌకర్యార్థం మరిన్ని ఆర్టిసి బస్సులు ఎలక్ట్రికల్ బస్సులు త్వరలో ఏర్పాటు చేస్తాం**

**ప్రజా సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యం**

**రవాణా శాఖ యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి. : ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడి**



**ధర్మవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెరుగైన రహదారులు నిర్మిస్తామని రాష్ట్ర ప్రజల సౌకర్యం మరిన్ని ఆర్టీసీ బస్సులతో పాటు పట్రికల్ బస్సులు కూడా త్వరలో ఏర్పాటు చేస్తామని, ప్రజా సంక్షేమమే ఎన్ డి ఏ ప్రభుత్వము యొక్క ముఖ్య లక్ష్యము అని రవాణా శాఖ యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణంలో ఆరు నూతన బస్సులను వారు పూజలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసే ప్రారంభించారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని విలీనం చేశారే కానీ సమస్యలు పరిష్కరించకపోవడం వలన ఆర్టీసీ ఉద్యోగుల యొక్క భద్రత జీవన విధానం కుంటూ పడిందని వారు మండిపడ్డారు. అంతేకాకుండా వైయస్సార్ పార్టీ కార్యాలయాల కోసం ఆర్టీసీ స్థలాలను కూడా తాకట్టు పెట్టడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన 90 రోజులకే ప్రతిరోజు రాష్ట్రంలో మూడు నూతన బస్సులను నడుపుతున్నామని, వచ్చే ఐదు సంవత్సరాలలో ఐదువేల నూతన బస్సులను తెప్పించేందుకు ముఖ్యమంత్రితో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే 1400 బస్సులకు గాను 600 బస్సులు రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో



బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. చిత్తశుద్ధిగా సంకల్ప దిశలో వెళుతున్న ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రస్తుతం మార్పు కనిపిస్తోందని, ఇంకను మరింత అభివృద్ధి దశలో ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు ఉంటుందని తెలిపారు. ఇందుకుగాను వారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు జిల్లా తరపున తెలిపారు. ప్రతి గ్రామానికి నూతన రోడ్లు వేయటం మరమ్మత్తులతో కూడిన రోడ్లను తప్పకుండా వేయడం జరుగుతుందని



తెలిపారు. గత వైయస్సార్ ప్రభుత్వంలో జాతీయ రహదారులు కేంద్ర ప్రభుత్వం అనుమతించినప్పటికీ, వైయస్సార్ ప్రభుత్వం భూమి సేకరించకపోవడం వల్ల నేడు రహదారులు నిర్మించలేకపోయామని తెలిపారు. అనంతరం నూతన బస్సులో వారు కొద్దిసేపు ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో ప్రజా రవాణా అధికారి మధుసూదన్, బిజెపి నాయకులు దూల రాజారెడ్డి, డి .చెర్లోపల్లి నారాయణస్వామి, ముది గుబ్బా ఎంపీపీ ఆదినారాయణ, మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు, జింక రామాంజనేయులు, డిపో మేనేజర్లు సత్యనారాయణ , షేక్ ఇనాయతుల్లా, సూపర్వైజర్లు సికిందర్, శ్రీరాములు డిపో ఉద్యోగులు, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున డిఎస్పి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.





# పోలవరం ప్రాజెక్ట్ పెరిగిన అంచనాలపై

# మరో శ్వేతపత్రం విడుదల చేయాలి

**ముంపు గ్రామాల్లో అక్టోబర్ 3న గ్రామసభలు జరపాలి**
**అయినాపురపు సూర్యనారాయణ డిమాండ్**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** పెరిగిన పోలవరం వ్యయం ఖలతో ముఖ్యమంత్రి చంద్రబాబు మరో శ్వేతపత్రం విడుదల చేయాలని ఆదివాసీ మహాసభ న్యాయ సలహాదారు అయినాపురపు సూర్యనారాయణ డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమవడంతో నిర్వాసితుల సంఖ్య మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో సోమ వారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2020 ఫిబ్రవరి 29న పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ బి.సుధాకర్ బాబు కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో ఎస్టీలు 56495, ఎస్సీలు 7134, ఓబిసిలు 34266, ఓసిలు 7706, మొత్తం 105601 కుటుంబాలు నిర్వాసితులవుతున్నా రని పేర్కొన్నారన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఒక కుటుంబంగా క్రొత్త భూసేకరణ చట్టం పేర్కొందని, 2020 నాటికి 14 సంత్సరాలు వయస్సు వున్న వ్యక్తి ఇప్పుడు 18 సంవత్సరాలు పూర్తియి ఒక కుటుంబంగా పరిగణించబడతార ని తెలిపారు. ఈసంఖ్య పెరుగుతుంది గాని తగ్గదని. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన శ్వేతపత్రంలో మొత్తం నిర్వాసితుల సంఖ్య 96,660 గా వెల్లడించారన్నారు. అంటే సుమారు 10వేల కుటుంబాలను తగ్గించి చూపించారని దీనికి కారణాలు వెల్లడించలేదు. ఏ గ్రామాలను ముంపు నుండి తప్పించారో వివరణ లేదు. ఛీఫ్ ఇంజనీర్ నివేదిక ప్రకారం ఫేజ్ 1అంటే ం41.15 దశలో 20,870 మంది నిర్వాసిత కుటుంబాలను ఆర్ అండ్ ఆర్ కాలనీలకు పంపించవలసి వుంది. అయితే ముఖ్యమంత్రి శ్వేతపత్రంలో ఫేజ్ 1లో 38,060 కుటుంబాలు నిర్వాసితులవుతారని వీరిలో 12797 మంది నిర్వాసితులను ఆర్ అండ్ ఆర్ కాలనీలకు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం చీఫ్ ఇంజనీర్ నివేదిక ప్రకారం 1,67,339 ఎకరాలు భూసేకరణ జరగాలి. ముఖ్యమంత్రి శ్వేతపత్రం ప్రకారం ఫేజ్ 1 కోసం 83,659 ఎకరాలు ఫేజ్ 2 కోసం 29,465 ఎకరాలు భూసేకరణ చేసి స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఫేజ్ 1లో ఇంకా 16,440 ఎకరాల భూమిని సేకరించవలసివుందని ముఖ్యమంత్రి శ్వేతపత్రంలో పేర్కొన్నారు. ఫేజ్ 1 లో భూసేకరణ పూర్తి కాకుండా ఫేజ్ 2 లో భూసేకరణ ఎందుకు చేశారో ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. ఒరిసా ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన కేసును ఓ.యస్. నెం.4/2007, ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వం,పర్యావరణ పరిరక్షణ బోర్డు. సుప్రీంకోర్టులో వేసిన ఓ.యస్.నెం.3/ 2011,డబ్ల్యూపి. 224/2012, టి.పి.(సి) నెం. 1159/2008 ఇప్పటికీ పెండింగ్లో వున్నాయని, వీటి పరిష్కారం విషయమై శ్వేతపత్రంలో ఎక్కడా లేదు. ఇవి పెండింగ్లో వుంటే వుంటే ప్రాజెక్టు నిర్మాణం పూర్తికాదన్నారు. ఫేజ్ 1 లో భూసేకరణ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కోసం 7,116 కోట్లు అవుతుందని ఫేజ్ 2 లో 18,801 కోట్లు అవుతుందని శ్వేతపత్రంలో పేర్కొన్నారు. ఈ "లెక్కలన్నీ వాస్తవం కాదు. ఈ ఆదేశాలు పాటించకుండా కాఫర్ డ్యాం కట్టడం వలన కాంటూర్ లెవెల్స్ మారిపోయాయి. భూమిలేని 40వేల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు కనీసం ఎకరం భూమి క్రొత్త భూసేకరణ చట్టం ప్రకారం ఇవ్వవలసివుంది. వియస్ యస్ భూములకు పరిహారం చెల్లించాలని లోకాయుక్త చెప్పింది. క్రొత్త భూసేకరణ చట్ట ప్రకారం పెరిగిన ధరలకనుగుణంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పెంచాలని డిమాండ్ చేశారు. పీసా చట్టం క్రింద గిరిజనులకు అదనపు పరిహారం చెల్లించాలి. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2007లో ఇచ్చిన ఆదేశాల మేరకు మొత్తం 276 గ్రామాలకు భూసేకరణ పూర్తి చేసి నష్టపరిహారం, ఆర్ %డ% ఆర్ ప్యాకేజీ చెల్లించిన తరువాతనే ప్రాజెక్టులో నీరు నింపే నిర్మాణ పనులు చేపట్టాల్సి వుంది. ఇవన్నీ జరగాలంటే భూసేకరణకు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కి సుమారు లక్ష కోట్లు అవసరముంటుంది. ప్రభుత్వం వెంటనే నిపుణులతో చర్చించి తిరిగి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే వ్యయాన్ని లెక్కకట్టాలని అంత సొమ్ము కేంద్ర ప్రభుత్వం ఇవ్వని పక్షంలో నిర్మాణ బాధ్యతలు కేంద్రానికే అప్పగించాలని ఆదివాసీ మహాసభ డిమాండ్ చేస్తుందన్నారు. కాగ్ చెప్పిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో వెంటనే యం.ఓ.యు. కుదుర్చుకోవాలి. అక్టోబర్ 3న పంచాయితీ రాజ్ చట్టం ప్రకారం పోలవరం ముంపు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించాలని కోరారు. సెప్టెంబర్ 16న హైకోర్టు సీనియర్ న్యాయవాది, ప్రజాహక్కుల కోసం పనిచేసిన బొజ్జా తారకం 8వ వర్ధంతిని పోలవరం నిర్వాసిత ఎస్సీ, ఎస్టీల హక్కుల పోరాటదినంగా ఆదివాసీ మహాసభ పాటిస్తుందని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివాసీ మహాసభ నాయకులు గిడుతూరి చిన్నారావు,అరగంటి వీరభద్రారెడ్డి, కెచ్చెల అబ్బాయి రెడ్డి, జక్కల పాండవులు, మద్దిపాటి సతీష్,పోశమ్మ, సోడే పుష్ప, తాళ్లూరి భవాని, గుంటే బుజ్జి, పూనెం విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సీతారామ్ ఏచూరికి భారతరత్న అవార్డు ప్రకటించాలి

***భారత పార్లమెంట్ లో సీతారామ్ ఏచూరి చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలి***

***ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారామ్ ఏచూరి కి ఘన నివాళి***



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రజాస్వామ్యవాది, ఉత్తమ పార్లమెంటేరియన్ సీతారామ్ ఏచూరి కి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వైరాల అప్పారావు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ఘన నివాళులు అర్పించారు. ఆదివారం రాత్రి బైపాస్ రోడ్ లోని సిమెంట్రిపేట బాబు జగ్జీవన్ రావ్ కమిటీ హాల్ వద్ద సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి పవన్, సిఐటియు జిల్లా కార్యదర్శి పూర్ణిమ రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజా, డి. వై. ఎఫ్. ఐ జిల్లా నాయకులు వి.రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వైరాల అప్పారావు మాట్లాడుతూ కామ్రేడ్ సీతారామ్ ఏచూరి గొప్ప ప్రజాస్వామ్య వాది అని కొనియాడారు. తన 50 ఏళ్ల రాజకీయ జీవితంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని పేర్కొన్నారు. కామ్రేడ్ సీతారామ్ ఏచూరి తెలుగు వారు కావడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణం అని అన్నారు. 77 ఏళ్ల వయసులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి కృషి చేశారని అన్నారు. భారత ప్రజల అభ్యున్నతికి పోరాడిన యోధుడైన కామ్రేడ్ సీతారామ్ ఏచూరి కి భారతరత్న అవార్డు ప్రకటించాలని, భారత పార్లమెంట్లో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం నగర కార్యదర్శి పవన్ మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి భారత కార్మిక, కర్షక, కమ్యూనిస్టు ఉద్యమానికి తీవ్ర లోటు అని అన్నారు. కార్మిక హక్కుల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన జీవితాంతం పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టౌన్ ఇంచార్జ తోలేటి రాంప్రసాద్, రాష్ట్ర నాయుకులు డాన్ సూరి మాదిగ, రచర్ల సుధాకర్, వైరల రమేష్, కూరాకుల రాజు, పెద్దాపూడి ఎల్లారావు, అర్జున్ మాదిగ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెంగ్రామంలో సాంప్రదాయంగా వైభవంగా జరిగిన

# గణపతినవరాత్రి మహోత్సవములు



**రావులపాలెం, విశ్వం వాయిస్ :** కోనసీమముఖద్వారమైన రావులపాలెంగ్రామంలో వసంత్ విహార్ అపార్ట్ మెంట్లో భక్తుల యొక్క సహాయసహకారలతో భక్తిశ్రద్ధలతో సంపూర్ణంగా మట్టితో చేసినగణపతి విగ్రహము నకు ప్రతినిత్యము దంపతీయుక్తంగా ఉదయం సాయంత్రం వేదోక్తంగా పూజాకార్యక్రమములు, గరికెపూజలు,చతుర్వేదస్వస్తితో రావులపాలెంగ్రామం తిరుమల తిరుపతి దేవస్థానవేదపండితులైన బ్రహ్మశ్రీ పెడసనగంటి సీతారామమూర్తిశర్మ అవధాని బ్రహ్మత్వంలో శ్రీగణపతిస్వామివారికి పూజాకార్యక్రమములు సశాస్త్రీయంగా జరుపబడ్డాయి శ్రీస్వామివారిసన్నిధిలో మహిళామూర్తులచే ప్రతినిత్యం శ్రీలలితా,విష్ణుసహస్రనామములు, భగవద్గీత పారాయణములు, భజనసేవా కార్యక్రమములు జరుపబడ్డాయి,మైకులలో సినీగీతాలు వివిధపాశ్చాత్యపు ధోరణిలో కాకుండా, శ్రీవినాయకుని సంపూర్ణ మట్టివిగ్రహందగ్గరనుండీ పూజాకార్యక్రమములు, నిమజ్జనోత్సవం, అన్నసంతర్పణ ఇవన్నియూ సశాస్త్రీయంగా జరుపుట వసంత్ విహార్ అపార్ట్ మెంట్ వాసుల భక్తిశ్రద్ధలే కారణమని పర్యావరణాన్ని రక్షించు కోవటం మన ధర్మమని సీతారామశర్మ అవధాని తెలియజేసారు. ఈగణపతినవరాత్రి మహోత్సవములలో స్థానిక డిప్యూటి తహశీల్దార్ రాపాక దుర్గారామచంద్రమూర్తి శర్మ వసంత్ విహార్ అపార్ట్ మెంట్ వాసులందరూ పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ విద్యార్థులకు విద్యను

# దూరం చేస్తున్న ఎన్డీఏ కూటమి


**పులివెందుల మెడికల్ కళాశాలకు మూడో విడత కౌన్సిలింగ్ లో సీట్లు కేటాయించాలి**





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్న్యూస్ :** రాజమండ్రి నగరంలో మావో భవన్ నందు పిడిఎస్యు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్ మాట్లాడుతూ నేషనల్ మెడికల్ కౌన్సిల్ అనుమతులు ఇచ్చిన పులివెందుల మెడికల్ కళాశాలలకు సీట్లు కేటాయించవద్దని రాష్ట్ర ప్రభుత్వమే ఎన్.ఎం.సి కి లేక రాయడం వైద్య విద్యార్థులకు తీరని అన్యాయం చేస్తుందన్నారు.రాష్ట్రంలో వేలాది మంది విద్యార్థులు లక్షల రూపాయల ఫీజులు కట్టి కోచింగ్ లు తీసుకుని ర్యాంకులు సాధిస్తే నేడు సరిపడా సీట్లు లేక ఇతర దేశాలలో వైద్య విద్యను అభ్యసించడానికి మధ్యతరగతి విద్యార్థులు వెళుతున్నారని,కానీ మన రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన మెడికల్ కళాశాలలో ఉన్న సీట్లను భర్తీ చేస్తే మన రాష్ట్ర విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కానీ ప్రభుత్వం నూతన మెడికల్ కళాశాలలో మౌలిక వసతులు, నిర్వహణ ప్రొఫెసర్లు నియామకం చేపట్టలేక మాకు వద్దు అనడం వైద్య విద్యార్థులను తీవ్రంగా అవమానించడమే అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎన్.ఎం.సి కి రాసిన లేఖను వెనక్కు తీసుకొని,మూడో విడత కౌన్సిలింగ్లో పులివెందుల మెడికల్ కళాశాలకు సీట్లు కేటాయించాలని వైద్య విద్యార్థుల పక్షాన డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేష్ యువకులం పాదయాత్ర చేస్తున్న సమయంలో వేలాదిమంది విద్యార్థుల మధ్య వైసిపి ప్రభుత్వం వైద్య విద్యను వ్యాపారంగా మార్చింది వారి దగ్గర నుంచి డబ్బులు దోచుకోవడానికి జీవో నెంబర్ 107,108 తీసుకొని వచ్చి సెల్ఫ్ ఫైనాన్స్ క్వేట పేరు పెట్టి 50% సీట్లను ప్రభుత్వ రంగ మెడికల్ కళాశాలను నడిపింది అని అన్నారు. ఏఐఎస్ఎఫ్ వైసీపీ తీసుకున్నటువంటి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వ రంగ మెడికల్ కళాశాలలో కార్పొరేట్కరణ సరికాదని అనేక రకాలుగా పోరాటాలు కొనసాగించడం జరిగింది. వైద్య విద్యార్థులకు గత ప్రభుత్వంలోనే కనీసం కొంతనైనా న్యాయం జరిగిందని విద్యార్థులు అదేవిధంగా వారి తల్లిదండ్రులు పిడిఎస్ యు నాయకత్వంగా మేము భావిస్తున్నాం ఎందుకంటే వారు 50% సీట్లను కన్వీనర్ కోటా కింద మరియు 50% సీట్లను సెల్ ఫైనాన్స్ కోటా కింద కేటాయించారు కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్నటువంటి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మొత్తం 100% కార్పొరేట్ చేతుల్లోకి దానాధత్వం చేయడానికి ప్రయత్నిస్తుంది కావున వెంటనే వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆలోచన చేసి తీసుకు నేటువంటి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని విద్యార్థుల పక్షాన డిమాండ్ చేస్తున్నాము. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులు కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చెప్పి ఈ సందర్భంగా కోరుచున్నాము. ఈ సమావేశంలో పిడిఎస్ యు జిల్లా నాయకుడు భాను ప్రసాద్,దినేష్ , విక్రమ్,రోహిత్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి హోమం



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** స్థానిక తాలూకా ఆఫీసు ఉత్తర వీధిలోని విద్యాగణపతి దేవాలయం 26వ గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా వెంకటరమణ, కళ్యాణి దంపతులచే గణపతి హోమం,పూర్ణాహుతి ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి హోమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీ కామేశ్వరి శాస్త్రీయ సంగీత నృత్య కళాక్షేత్రం ఎం.ఆర్.జ్యోతి నిర్వాహణలో శుభశ్రీ, వాషిత,( శ్రీ పార్వతి, చరిత, ఐశ్వర్య, లీల, శ్రావణి,సాకేత్, రాణిల భక్తి సంగీతం అలరించింది. అనంతరం శ్రీలలిత ఐశ్వర్యాంబిక నృత్యక్షేత్రం ఆధ్వర్యంలో గురు కుమారి, శ్రీవత్సల శర్మ నిర్వాహణలో జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో శ్రీ విద్యాగణపతి దేవాలయ కమిటీ సభ్యులు గాడేపల్లి సత్యనారాయణమూర్తి,గాడేపల్లి అన్నపూర్ణ, దంతుర్తి ప్రసాద్,బుర్రా రవికుమార్, దివాకర్ల ఆనంద్,చిల్లరిగే అన్నాజీరావు,కలవల మాధురి సాగర్, బొగ్గవరపు వేణుగోపాల్, మునుకుట్ల వెంకట గోపీనాథ్,తురగా శ్రీనివాసరావు, వాడ్రేవు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులను గత ప్రభుత్వం వేధించింది

- 25 వేల పెండింగ్ బిల్లులను చెల్లించాలి
- ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్.సూర్యనారాయణ డిమాండ్





సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్: గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉద్యోగులను తీవ్రస్థాయిలో వేధింపులకు పాల్పడిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె ఆర్ సూర్యనారాయణ ఆరోపించారు. స్థానిక శ్రీ వెంకటేశ్వర అనం కళా కేంద్రంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు సంఘం జిల్లా సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్.సూర్య నారాయణ పాల్గొని మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వంలో ఉద్యోగులు ఎదుర్కొన్న ఇబ్బందులు ప్రస్తావించారు. ఉద్యోగుల సమస్యలపై గళ మెత్తితే నిర్ధాక్షిణ్యంగా అణిచి వేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు న్యాయపరంగా చెల్లించాల్సిన బిల్లులపై రోడ్డెక్కి పోరాటం చేయడంతో పాటు రాష్ట్ర గవర్నర్ దృష్టికి కూడా తీసుకెళ్తే ప్రభుత్వం తనపై కక్ష కట్టిందన్నారు. ఉద్యోగుల సంఘ నాయకుడిగా ఉన్న తనను, తన కుటుంబాన్ని వేధింపులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బాలీవుడ్ నటి కాదంబరి జిత్వాని ని వేధించినట్టు గానే తనను ప్రభుత్వ అధికారులు వేధించారని వాపోయారు. ఈ వేధింపులపై హైకోర్టు, అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే ప్రభుత్వ, పోలీసు అధికారులు సైతం వెనక్కు తగ్గారని పేర్కొన్నారు. చివరకు చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వస్తే గాని తాను ప్రాణాలతో బయటపడలేదని సూర్యనారాయణ ఆవేదన చెందారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన 25 వేల కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని.. అది గత జగన్ ప్రభుత్వంలో నెరవేరకపోవడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లుల విషయంలో తాత్సారం చేయకుండా ఒక ప్రణాళిక బద్ధంగా ఇచ్చేందుకు ప్రభుత్వం అడుగులు వేయాలని కోరారు. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్ పాపారావు, జిల్లా నుండి అన్ని శాఖల ఉద్యోగులు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా మహమ్మద్ ప్రవక్త జయంతి వేడుకలు


- భారీ ర్యాలిలో పాల్గొన్న ముస్లిం సోదరులు
- ముఖ్య అతిథిగా కార్మిక మంత్రి సుభాష్





రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ : మహమ్మద్ ప్రవక్త సూచించిన శాంతి మార్గంలో ముస్లింలందరూ నడవాలని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురం పట్టణం జామియా మసీదులో నవజవాన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో హజరత్ మొహమ్మద్ సలల్లుహు అలైహి వ సలాం జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా అసలైన మాట్లాడుతూ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిన శాంతి, సామరస్యాలతో కూడిన అడుగుజాడల్లో మనమందరం నడిచి శాంతి సమాజాన్ని నెలకొల్పాలన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మంత్రి సుభాష్ శుభాకాంక్షలు తెలిపారు. మత గురువులు ఆఫీస్ కమలుద్దీన్, గులాం మొహిద్దిన్, జామియా మసీద్ ప్రెసిడెంట్ అబ్దుల్ కరీంలు పవిత్ర ఖురాన్‌ను పటించి మహమ్మద్ ప్రవక్త బోధనలను చదివి వినిపించారు. అందరూ సోదర భావంతో మెలగాలని సల్లల్లాహు అలైహి వసల్లం సందేశం అందించారన్నారు . తొలుతగా పట్టణ జామియా మస్జిద్ నుండి శాంతి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో జామియా మస్జిద్ ముస్లిం పెద్దలు, చిన్నారులు పాల్గొన్నారు. వైస్ ప్రెసిడెంట్ షేక్ దావూద్ సెక్రటరీ సయ్యద్ మొహద్దీన్ భాష, మౌజన్ సంజిత్, ఫైరోస్, కమిటీ సభ్యులు సయ్యద్ హుస్సేన్, షేక్ రహీం, షేక్ కరీముల్లా, బషీరుద్దీన్, సయ్యద్ షాహిన్షా, సలీం, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎండి ఖాజా మొహిద్దీన్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ కె ఎమ్ కె కె మస్తాన్ టిడిపి మైనార్టీ సెల్ టౌన్ అధ్యక్షుడు ఎండి అల్లావుద్దీన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు. కవల నానాజీ కంచుమర్తి బాబురావు నాయుడు మాస్టారు పదం మూర్తి, షిరిగినిడి దుర్గాప్రసాద్, నాపరెడ్డి బలరాం, దంగేటి గౌరీ శంకర్. కట్ట నాగేశ్వరరావు గడి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# త్రిషాల్ రాజ్‌కుమార్‌కు జాతీయ టేబుల్ టెన్నిస్ పోటీల్లో సిల్వర్ మెడల్




రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: నగరానికి చెందిన టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు జాతీయ టేబుల్ టెన్నిస్ పోటీలలో సిల్వర్ మెడల్ సాధించాడు. రాజమండ్రి గౌతమి టేబుల్ టెన్నిస్ అకాడమీ క్రీడాకారుడు, ప్రస్తుత పి.ఎస్.పి.బి. క్రీడాకారుడు అయిన సురపూరెడ్డి త్రిషాల్ రాజ్ కుమార్ హిమాచల్‌ప్రదేశ్, కాంగ్రా, రెయిన్బో అకాడమీలో సెప్టెంబర్ 11నుండి18 వరకు జరుగుతున్న యూ. టీ. టీ. నేషనల్ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ పోటీలలో అండర్ 15 బాలుర విభాగంలో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించాడు. విభజిత ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ ఘనత సాధించిన మొట్టమొదటి క్రీడాకారుడు గా త్రిషాల్ రాజ్ కుమార్ చరిత్ర సృష్టించాడని, భవిష్యత్తులో మరింత కఠినంగా ప్రాక్టీస్ చేసి అంతర్జాతీయ స్థాయిలో కూడా గొప్ప విజయాలు సాధించాలని ఏపీటీటీఏ ఉపాధ్యక్షులు, తూర్పుగోదావరి టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు విశ్వనాథం భాస్కర రామ్, అధ్యక్షులు జె.వి.వి. అప్పారెడ్డి, కోశాధికారి కే. సత్యనారాయణ (భీము), కోచ్ లైన పి.వేణు గోపాల రావు, వి.టీ.వి.సుబ్బారావు అభినందించారు. అసోసియేషన్ సభ్యులైన పి.వి.వి సత్యనారాయణరావు, పి సారంగధరరావు, పి.శ్రీ లక్ష్మి జి. సురేష్‌కుమార్, టిబాపిరాజు, టి.మధు కుమార్, ఆసిఫ్ ఖాన్, ఎన్.ఎస్. ఫల్గున్, చరణ్ కార్తీక్ మరియు అనేక మంది క్రీడాకారులు త్రిషాల్ రాజ్ కుమార్ ను అతని తండ్రి సురపూరెడ్డి సూర్య ప్రకాష్ ను అభినందించారు.

## రైతు సహకార పరపతి సంఘంలో
# గొట్టుముక్కల సేవలు ప్రశంసనీయం : ప్రవీణ్‌కుమార్

- రైతులు అభిమానులు ఘన సత్కారం
- సుధాకర్ వర్మ సేవలు సంఘానికి అవసరం







కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రైతు సహకార పరపతి సంఘంలో గొట్టుముక్కల సుధాకర్ వర్మ సేవలు ప్రశంసనీయమని డిసిసిబి జనరల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, డిసిసిబి ఆప్కాబ్ జనరల్ మేనేజర్ బాపూజీ తదితరులు ప్రశంసించారు. ఆదివారం కనుపూరు శ్రీ మల్లికార్జునస్వామి ఆలయం పక్కనున్న ధన్వంతరి సహస్రయు పీఠంలో సుధాకర్ వర్మ రిటైర్మెంట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీబీ అధికారులు, పిఎసిఎస్ జిల్లా నాయకులు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు తదితరులు మాట్లాడుతూ 1952లో గుమస్తాగా ఉద్యోగంలో ప్రవేశించి పని యందు అవగాహన పెంచుకొని నిబద్ధత అందరి మన్నలను పొందుతూ నేడు సీఈఓగా ఇటువంటి మచ్చ లేకుండా రిటైర్ కావడం ఒక్క సుధాకర్ వరకే దక్కిందన్నారు. సంఘ అభివృద్ధికి, తోటి ఉద్యోగుల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించారన్నారు. కోరుకొండ సొసైటీని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తూ అందరి రైతుల మన్ననలు చూరగున్నారని పలువురు కొనియాడారు. మాజీ సొసైటీ అధ్యక్షులు పుల్లెపు వీరన్న కాపు, నాగా రమేష్ తదితరులు సంఘ అభివృద్ధి, రైతులు అభ్యున్నతికి కున్నాళ్లు తమ సేవలను సంఘానికి ఉపయోగించాలన్నారు. డిసిసిబి జిల్లా అధికారులు, సంఘ నాయకులు, రైతులు పలువురు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున విచ్చేసి సుధాకర్ వర్మ దంపతులకు పూలమాలలు వేసి సాలువతో ఘనంగా సత్కరించి పెద్ద ఎత్తున అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ వర్మ మాట్లాడుతూ తన మీద ఎంతో అభిమానంతో కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి జిల్లా అధికారులు, జిల్లా సంఘ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో జోరుగా గణపతి నిమజ్జనాలు



కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్: మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా పలువాడల్లో వినాయకుడిని నెలకొల్పి చవితి మహోత్సవాల అనంతరం నేడు ఘనంగా గణపతి నిమజ్జనాలు నిర్వహించారు. సోమవారం కోరుకొండ, పశ్చిమ గోనగూడెం, కాపవరం, జంబుపట్నం, శ్రీరంగపట్నం తదితర గ్రామాల్లో బ్యాండ్ మేళాలతో వివిధ సాంస్కృతి కార్యక్రమాలతో గణపతి నిమర్జనాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పలు గ్రామాల్లో వినాయక చవితి మహోత్సవాలను ముగింపు సందర్భంగా భక్తుల సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల గౌరవ అధ్యక్షులు బదిరెడ్డి సత్యనారాయణమూర్తి, సర్పంచ్ కర్రి లక్ష్మీసరోజ గణేష్, కటకం సత్యనారాయణ, నీరుకొండ బాబ్జి, కోలా వీరేష్, ముసిణి శ్రీనివాస్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దేశీయ వైద్య సంఘ నేత
# డా.సబ్బిన శ్రీనివాసరావుకి నివాళి



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ దేశీయ వైద్య సంఘం అధ్యక్షులు, సౌమ్య శీలి, స్నేహపాత్రులు, డా. సబ్బిన శ్రీనివాసరావు (62) హృదయసంబంధ వ్యాధితో ఆకస్మికంగా మృతిచెందారు. ఈ సందర్భంగా దేశీయ వైద్య సంఘ సభ్యులు డా. సబ్బిన నివాస గృహానికి వెళ్ళి ఆయన భౌతిక కాయానికి పుష్పమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. సంఘ ప్రధాన కార్యదర్శి ఆకాశం గౌరీష్ బాబు తన సంతాపాన్ని ప్రకటిస్తూ, డా. సబ్బిన సేవలు గుర్తు చేసుకుంటూ ఆయుర్వేద వైద్యునిగా ఎంతోమందికి వైద్య సేవలు అందజేసి స్వస్థత చేకూర్చారని, అవిశ్రాంత కృషి, నిబద్ధతతో కూడిన పని విధానం, అందరినీ ప్రేమతో పలుకరించడం, అమనదరినీ ఆకట్టుకునే మనస్తత్వం కలవారని కొనియాడారు. ఆయుర్వేద వ్యాప్తికి, సంఘ విస్తృతికి ఎనలేని సేవలు అందించారని ఆయన మరణం సంఘానికి తీరని లోటన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి తగిన ఆత్మ స్థయిర్యం ఆ భగవంతుడు కలుగజేయాలని కోరుకుంటూ తమ సంతాపాన్ని తెలిపారు. సంఘ ఉపాధ్యక్షులు రెడ్డి చంద్రశేఖర్, కోశాధికారి శెట్టి సత్య నారాయణ, లొల్ల రామచంద్రరావు (రాంజీ), జోగిరాజు, కె.యస్.యన్. మూర్తి, కలిశెట్టి సత్యనారాయణ, నామాల శ్రీనివాసరావు, డి.నాగిరెడ్డి, విన్నకోట గోపాల్, రామేన ఆది నారాయణ, జి.శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# చార్లీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు సహాయం





సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కృష్ణాజిల్లా విజయవాడ పరిసర ప్రాంతాలు జలమయమై జనజీవనం అస్తవ్యస్తమైంది. తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన చార్లీ ఫౌండేషన్ డైరెక్టర్ పాస్టర్ ఎన్. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వరద బాధితులకు సహాయాన్ని అందించారు. విజయవాడలోని సింగ్ నగర్ వాంబే కాలనీలో సుమారుగా 200 కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చార్లీ ఫౌండేషన్ డైరెక్టర్ పాస్టర్ ఎన్. విజయ్ కుమార్, పాస్టర్ ఎన్. జాన్సన్, దినేష్, సంతోష్, రాంబాబు, యూత్ పాల్గొన్నారు.

# స్నేహితులు అంటే మీలానే ఉండాలి




రాజోలు నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ : సఖినేటిపల్లి మండలం సఖినేటిపల్లి తోట గ్రామంలో 97-98 సంవత్సరంలో లూధరన్ హైస్కూల్ సఖినేటిపల్లిలో కలిసి చదువుకున్న శాంతి శేఖర్ అనే వ్యక్తి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించడం జరిగింది. అయితే తనతో చదువుకున్న టెన్త్ క్లాస్ బ్యాచ్ లో కొంతమందికి విషయం తెలుసుకొని అ కుటుంబాన్నికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, తమ వంతు సాయంగా తన స్నేహితుడు కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉదేశంతో భార్య సునీత, కుమారుడు. రావి సుశాంత్, కుమార్తె : రావి శాంతిశ్రీస్ ఇద్దరు పిల్లలు భవిష్యత్తు కోసం ఓల్డ్ స్టూడెంట్స్ ద్వారా వసూలు 1,00,000/- చెకరించి అ సొమ్మును పోస్టు ఆఫీసు ద్వారా ఇద్దరు పిల్లలు పేరున 50,000 మరియు 50,000 చొప్పున ఫిక్స్డ్ డిపాజిట్ చేయడం జరిగింది. కష్ట కాలంలో ఆదుకున్నవాళ్లే నిజమైన స్నేహితులు అనే దానికి మరణించిన శాంతి శేఖర్ స్నేహితులని గ్రామస్తులు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గంటా చార్లీ సత్యవేద కుమార్, నల్లి ప్రసాదరావు, తాడి.సహదేవ్, నల్లి చిట్టిబాబు, దీపాటి రాజారత్న సుధాకర్, కంది కొట్లు రాజ్ కుమార్, వెన గొట్లు ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు.

## చిన్న బడ్జెట్‌లో
# అన్ని వర్గాలను అలరించే ఈ సినిమా

- ప్రొడక్షన్ నెంబర్ వన్ సినిమా పూజా కార్యక్రమాలు




ధవలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్: యంగ్ డైరెక్టర్ శ్రావణ్ సందీప్ బులా దర్శకత్వంలో ప్రొడక్షన్ నెంబర్ వన్ పేరిట నిర్మిస్తున్న చిన్న సినిమా పూజా కార్యక్రమాలు ఆదివారం ధవళేశ్వరంలో నిర్వహించారు. విక్టరీ ఫిలింమేకర్స్ అసోసియేషన్ ప్రొడక్షన్ సారధ్యంలో ఎస్.ఎస్‌పక్షాన నిర్మిస్తున్న ఈ చిత్రానికి దీపక్ కందుకూరి కథ, మాటలు సమకూరుస్తున్నారు. సతీష్‌కుమార్, మంజుభార్గవి, తరుణ్, అంజలి, రమ్య, బాలాజీ, నాని నటిస్తున్న ఈ సినిమాలో కావేరి కర్రి సహనటిగా నటిస్తోంది. చిన్న బడ్జెట్‌లో అన్ని వర్గాలను అలరించే విధంగా ఈ సినిమా నిర్మిస్తున్నట్లు డైరెక్టర్ శ్రావణ్ సందీప్ చెప్పారు. చిత్ర నిర్మాణం వీలైనంత త్వరలో పూర్తిచేసి, థియేటర్లలో విడుదల చేయాలని భావిస్తున్నట్టు తెలిపారు.

## కోడిపందాలపై ఎస్సై రామ్‌కుమార్ దాడి

సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ఉండేశ్వరపురం గ్రామ శివారు పామాయిల్ తోటలో కోడిపందాలు నిర్వహణపై ఆదివారం సీతానగరం ఎస్సై రామ్‌కుమార్‌కు సమాచారం అందింది. అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి ఉండేశ్వర పురంలో కోడిపందాలు శిబిరాలపై ఎస్సై రాంకుమార్ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కోలమూరు, కొంతమూరు, తొర్రేడు గ్రామాలకు చెందిన ఐదుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 3850 రూపాయల నగదు, 3 పందెం కోళ్ల స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ రాంకుమార్ తెలిపారు.

# కాంట్రాక్టు స్టాఫ్ నర్సుల నోట మట్టి ..!

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వైద్య ఆరోగ్యశాఖలో జీఓనెంబరు 115 రగడ తీవ్రతరం అవుతున్నది. వైఎస్సార్సీపీ విధానాలతో వైద్య ఆరోగ్యశాఖలో పారా మెడికల్ ఉద్యోగాలకు రెగ్యులర్ నోటిఫికేషన్లు రాలేదు సరికదా.. ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్సుల మనుగడ కూడా ప్రశ్నార్ధకం అవుతున్నది. గత ప్రభుత్వం చేసిన తప్పుడు విధానాలను ఆర్ధిక భారంతో కూటమి ప్రభుత్వం అదే తప్పును కొనసాగించాల్సి వస్తోంది. అసలు వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీలను తేడాగా ఏవిధంగా భర్తీ చేశారో తెలిస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా ఆలోచనలో పడుతుంది. తద్వారా ఏళ్ల తరబడి కాంట్రాక్టు విధానంలో పని చేస్తున్న స్టాఫ్ నర్సుల కోసం ప్రభుత్వం కూడా ఒక సముచిత ఆలోచన చేయడానికి ఆస్కారం వుంటుంది. గ్రామ, వార్డు సచివాలయ ఏఎన్ఎంలకు ఇన్ సర్వీసు క్రింద జిఎన్ఎం శిక్షణ ఇచ్చి పదోన్నతులు కల్పిస్తున్నట్టు వారికి ప్రయోజనం చేకూర్చినా..ఎన్నో ఏళ్ల నుంచి కాంట్రాక్టు బేస్ ఉద్యోగాల్లో పనిచే స్టాఫ్ నర్సుల జీవితాలు మట్టి కొట్టుకుపోయే పరిస్థితులు నెలకొన్నాయి.. గత ప్రభుత్వం తేడా విధానంలోని లోపాలను, తప్పనిసరి పరిస్థితులను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు కాంట్రాక్టు స్టాఫ్ నర్సుల నోట మట్టికొడు తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత గ్రామ, వార్డు సచివాలయ శాఖను ఏర్పాటు చేసింది. తద్వారా 1.35 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగాలను కల్పించాలని సంకల్పించింది. అయితే అందులో చాలా పెద్ద కుట్రకోణం దాగి వుందని ఉద్యోగ సంఘాలు గొల్లు మన్నాయి. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కూడా తమ సేవలను పరిగణలోనికి తీసుకోవాలని డిమాండ్ చేస్తే కొందరి సేవలను కూడా వారి కొచ్చిన మార్కులు ఆధారంగా తీసుకొని అందరినీ కలిపి సుమారు 15,000 మందిని ఏఎన్ఎం ఉద్యోగాల్లోకి భర్తీ చేసింది. అంత వరకూ బాగానే ఉన్నా.. ఆ తరువాతే పరిపాలనా సౌలభ్యం కోసం, ఆర్ధిక భారాన్ని తగ్గించుకోవడం కోసం గత ప్రభుత్వం పెద్ద తప్పు చేసింది. కోవిడ్ తరువాత వేల సంఖ్యలో స్టాఫ్ నర్సులు ఉద్యోగ విరమణలు చేస్తున్నారని గుర్తించిన ప్రభుత్వం.. గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న రెగ్యులర్ ఏఎన్ఎంలకు ఇన్ సర్వీస్ పేరిట జిఎన్ఎం (స్టాఫ్ నర్సు) శిక్షణ ఇచ్చింది. అలా శిక్షణ ఇచ్చి ఊరుకున్న ప్రభుత్వం వారిని మళ్లీ సచివాలయాల్లోనే విధులు నిర్వహించాలని, వారికి జిఎన్ఎం పేస్కేలు కూడా వర్తింప చేయకుండా ఇక్కడే విధులు నిర్వహించుకుంటూ వచ్చింది. ఇక్కడ మీకు ఒక అనుమానం రావొచ్చు.



రెగ్యులర్ ఉద్యోగులకు ఇన్ సర్వీసు శిక్షణ ఇవ్వడం మంచిదే కదా అని.. నిజమే మంచిదే.. అది ఎలా అంటే..? ఇన్ సర్వీసులోని ఉద్యోగులకు అదనపు శిక్షణ ఇస్తే.. సదరు ప్రభుత్వ శాఖలోని ఖాళీలను బట్టి పోస్టుల్లోకి వీరికి ఉద్యోగోన్నతి కల్పించాలి. ఉద్యోగోన్నతి కల్పిస్తే ఏఎన్ఎం పే స్కేలు కాస్తా జిఎన్ఎం పేస్కేలులోకి మారుతుంది. కానీ గత ప్రభుత్వం ఆ విధంగా చేయలేదు. శిక్షణ ఇచ్చి మళ్లీ వారిని సచివాలయాల్లోనే ఉంచేసింది. ఓ ప్రక్క అప్పటికే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ విధానంలో సుమారు 15,000 మంది ఉద్యోగులు పని చేస్తుండగా వారిని ఏ మాత్రం పట్టించు కోలేదు. ఇపుడు మళ్లీ అలా శిక్షణ పొందిన జిఎన్ఎం స్టాఫ్ నర్సులను భారీగా ఖాళీలు అవుతున్న రెగ్యులర్ స్టాఫ్ నర్సు ఖాళీల్లో భర్తీ చేయడానికి ప్రభుత్వం యోచిస్తున్నది. ఇలా చేయడం వలన ఇప్పటి వరకూ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సుల ఉద్యోగాలు రెగ్యులర్ కాకుండా మరి కొన్నేళ్లు నిలిచిపోయే ప్రమాదం ఏర్పడింది. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టు స్టాఫ్ నర్సులంతా ఆందోళన బాట పట్టారు. వచ్చే ఏడాది కాలంలో సుమారు 3,000 పైగా రెగ్యులర్ స్టాఫ్ నర్సులు రిటైర్ కానున్నారు. ఒకేసారి అన్ని పోస్టు భర్తీ చేయాలంటే ప్రభుత్వం అంత త్వరగా చేపట్టదు. దానితో సచివాలయాల్లో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులను ఖాళీల్లో సర్దుబాటు చేయాలని యోచిస్తున్నది. అలా చేయడం ద్వారా కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు తీవ్రంగా నష్ట పోతారు. ఇప్పటికే సుమారు 15 ఏళ్లుగా పని చేస్తున్న వీరంతా ఉద్యోగాలు రెగ్యులర్ కావాలంటే మరి కొన్నేళ్లు ఆగాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలో ఆందోళనకు దిగిన స్టాఫ్ నర్సులు తమకు న్యాయం చేసిన తరువాత మాత్రమే మిగిలిన నియామకాలు చేపట్టాలని భీష్మించి కూర్చున్నారు. వీరంతా కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ప్రాణాలు ఫణంగా పెట్టి మరీ వైద్య సేవలు అందించారు. కనీసం వారి సేవలను గత ప్రభుత్వం పరిగణ లోనికి తీసుకోలేదు. సరికదా కూటమి ప్రభుత్వం కూడా వైఎస్సార్సీపీ ప్రభుత్వం మాదిరిగానే వ్యవహరిస్తోందని కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి త్వరలో భారీ సంఖ్యలో స్టాఫ్ నర్సులు (గత ప్రభుత్వం పెంచేసిన 2 రెండేళ్ల అదనపు సర్వీసు ఉద్యోగ విరమణతో) కొరత ఏర్పడ నుండటంతో.. ఇప్పటికే శిక్షణ పొందిన సచివాలయ స్టాఫ్ నర్సులకు కౌన్సిలింగ్ చేసి ఉద్యోగోన్నతుల పేరుతో భర్తీ చేస్తున్నారు. అలా చేసినా ఇంకా చాలా ఖాళీలు భర్తీ చేయాల్సి వుంటుంది. అందులోనూ చాలా మంది ఏఎన్ఎంలు జిఎన్ఎంలుగా శిక్షణ పొందలేదు కూడా. అదే సమయంలో ఇప్పటికే పనిచేస్తున్న కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు తమను రెగ్యులర్ చేసిన తరువాత ప్రభుత్వం సచివాలయ ఉద్యోగుల కోసం ఆలోచించాలని, దాని కోసం ఇచ్చిన జీఓ నెంబరు 115 రద్దు చేయాలని ఆందోళన తీవ్రతరం చేస్తున్నారు. ఇప్పటికే కాంట్రాక్టు స్టాఫ్ నర్సుల ఆందోళనతో రాష్ట్ర వ్యాప్తంగా వైద్య సేవల్లో అంతరాయం ఏర్పడుతున్నది. అదే వీరు పూర్తి స్థాయిలో సేవలను నిలుపుదల చేయడం మొదలు పెడితే పరిస్థితి మరింత జఠిలం కానున్నది. ఇప్పటి కిప్పుడు 15,000 మంది కాంట్రాక్టు స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేసే పరిస్థితి కూడా లేదు. గత ప్రభుత్వ పరిపాలనా సౌలభ్యం కోసం చేసిన ఈ నియామకాలు, ఇన్ సర్వీసు శిక్షణ కారణంగా ఇప్పుడు కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు నష్టపోవాల్సి వస్తోంది. వాస్తవానికి ఒక బ్యాచ్ స్టాఫ్ నర్సులకు ఉద్యోగోన్నతులు కల్పించే సమయంలో కనీసం కొంత శాతం మేరకైనా కాంట్రాక్టు స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేయాల్సి ఉంటుంది. ఎన్నో ఏళ్లుగా రెగ్యులర్ నియామకాల్లో కూడా వీరికి తీరని అన్యాయమే జరుగు తున్నది. కనీసం గ్రామ, వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న రెగ్యులర్ ఏఎన్ఎంలకు జిఎన్ఎంలుగా ఇన్ సర్వీసు శిక్షణ ఇచ్చే సమయంలో నైనా అప్పటికే పని చేస్తున్న స్టాఫ్ నర్సుల్లో కొందరినైనా రెగ్యులర్ చేసి ఉంటే మిగిలిన వారికి వారి సర్వీసులు కూడా రెగ్యులర్ అవుతాయని నమ్మకం వచ్చేది. కానీ గత ప్రభుత్వం, ఇప్పటి ప్రభుత్వాలు అలా చేయలేదు. ఇప్పటికైనా 15 ఏళ్లుగా కాంట్రాక్టు పద్దతిలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాల్సి వుంది. కాంట్రాక్టు స్టాఫ్ నర్సుల విషయంలో ఈ ప్రభుత్వం ఏ విధమైన నిర్ణయం తీసుకుంటుందో చూడాలి ..!

## మైనర్ బాలికకు న్యాయం చేసి పెద్దన్నగా నిలబడ్డ బర్రేకొండబాబు

- తల్లిదండ్రుల ఆస్తి వారసత్వంగా ఆమెకు దక్కేలా చర్యలు
- సింహాచలనగర్‌లోని ఇల్లు, ఇంటి పట్టా స్వాధీనపరిచిన కొండబాబు
- కుటుంబీకులు కొండబాబుకు కృతజ్ఞతలు
- స్థానిక ప్రజలు బర్రెకు అభినందనలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తల్లిదండ్రులు చనిపోవడంతో అమ్మమ్మ, తాతయ్య సంరక్షణలో ఉంటున్న మైనర్ బాలికకు తల్లిదండ్రులకు చెందిన ఇల్లు,ఆస్తి పత్రాలు దక్కేలా చేయడంలో పెద్ద అన్న పాత్రను పోషించిన రాజమండ్రి నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రె కొండ బాబు సఫలం అయ్యారు. కొండబాబు నిర్ణయం స్థానికులకు, బంధువులకు ఆమోదయోగ్యమైంది.వివరాల్లోకి వెళితే సింహాచల నగర్ శివాలయం సమీపవీధిలో ఉన్న ఆ ఇంటిలో కొంతకాలంగా వేరే వారు ఉంటున్నారు.తమ మనవరాలికి న్యాయం చేయాలని బాలిక తాతయ్య, అమ్మమ్మ,పిన్ని కొండబాబును కోరడంతో సోమవారం అక్కడికి వెళ్ళిన కొండబాబు ఆఇంట్లో ఉన్నవారిని ఖాళీ చేయించి బీసీ వర్గానికి చెందిన బాలిక విత్తనాల గీతా శైలు (శెట్టిబలిజ)కు ఇంటిపట్టా ఒరిజనల్ డాక్యుమెంటును, ఇంటి తాళం చెవులను అందించారు.ఈ సందర్భంగా కొండబాబు మీడియాతో మాట్లాడుతూ 2004లో తాను స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా ఉన్న సమయంలో వికలాంగుడైన విత్తనాల నాగేశ్వరరావుకు ఈ ఇంటి పట్టాను అతని భార్య విత్తనాల అనంతలక్ష్మి పేరున ఇచ్చామని గుర్తు చేశారు. అక్కడ ఇల్లు కూడా కట్టించి ఇచ్చామని 2012లో గీతాశైలు పుట్టిందని చెప్పారు. తర్వాత కాలంలో తల్లిదండ్రులు ఇరువురు మృతి చెందడంతో గీతాశైలు అమ్మమ్మ చిట్టూరి మహాలక్ష్మి, తాతయ్య చిట్టూరి పుల్లయ్య సంరక్షణలో నర్సిపూడిలో ఉండి చదువుకుంటోంది ప్రస్తుతం ఆమె వయసు 12 సొవత్సరాలు.ఏడో తరగతి చదువు తోందని కొండబాబు తెలిపారు.అయితే ఆ ఇంట్లో ఆమె నాన్న తరుపు బంధువులు ఉంటున్నారని వివరించారు. తల్లిదండ్రుల అస్తి న్యాయంగా, వారసత్వంగా ఆ బాలికకు చెందాల్సి ఉన్నందున ఆ ఇంట్లో వారిని ఖాళీ చేయించి గీతాశైలుకి ఇంటిని స్వాధీన పరిచామని కొండబాబు చెప్పారు. ఇకపై ఎవరైనా ఆఇంటి జోలికివస్తే ఉపేక్షించేది లేదన్నారు బాలికకు న్యాయం చేసిన కొండబాబును స్థానికులు బత్తి ఏడుకొండలు,నక్కా కృష్ణమ్మ,కృష్ణ,కుమార్ తదితరులంతా అభినందించారు.గీతా శైలు తాతయ్య, అమ్మమ్మ, పిన్ని కొండబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

### పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి

## అంకిత భావంతో పని చేస్తుంది

- లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు భీమవరపు వెంకటరెడ్డి, డా భాను ప్రసాద్
- యశోద పుట్టినరోజు సందర్భంగా వికలాంగులకు , వృద్ధులకు అన్నదానం



**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి భద్రాచలం కమిటీ ఆధ్వర్యంలో (పుట్టు వికలాంగురాలు) సంస్థ నిర్వాహకురాలు కొమ్మగిరి యశోద పుట్టినరోజు సందర్భంగా సోమవారం కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు భీమవరపు వెంకటరెడ్డి, విశిష్ట అతిథిగా సామాజిక ఉద్యమ నాయకులు ప్రముఖ హేతువాది, సాంఘిక ఉద్యమ నాయకులు డాక్టర్ భానుప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అరికెళ్ల తిరుపతిరావు, అల్లం నాగేశ్వరరావు, సామాజిక పరివర్తకులు పోలీస్ ప్రసాద్, రాయల రాములు పాల్గొని మాట్లాడుతూ వికలాంగులు, వృద్ధుల పట్ల పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి అంకిత భావంతో పనిచేస్తుందని, గత 27 సంవత్సరాలుగా పుట్టు వికలాంగురాలైన యశోద సేవలు చేస్తూ, సమాజంలో అనేకమంది వికలాంగులు తనలాగా ఇబ్బంది పడుతున్నారని, అటువంటి ఇబ్బందులు ఎవరికి కలగకుండా వికలాంగులకు, వృద్ధులకు తోడ్పాటునిస్తూ సమాజ సేవ చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భద్రాచల పట్టణంలో ప్రభుత్వం ఇచ్చిన బ్యాటరీ సైకిళ్లకు బ్యాటరీలు లేక అనేక మంది వికలాంగులు ఇబ్బంది పడుతున్నారని, ఆ ఇబ్బందిని పరిష్కరించేందుకు ప్రముఖులు ముందుకు రావాలని తెలియజేశారు. అనంతరం యశోద పుట్టినరోజు సందర్భంగా కొమ్మగిరి నిహాల్ కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి సభ్యులు అప్పల దాసు బాబు, జాన్ బాబు, బొక్క పున్నమయ్య ,కనుక వాసు, భూక్య కిషన్, అప్పారావు, నవీన్, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా పెరియర్, కొప్పుల నాగమణి , కుమారి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ఆశీస్సులు అందుకున్న అనుశ్రీ సత్యనారాయణ

- పలు అన్నసమారాధన కార్యక్రమాల్లో పాల్గొని అన్న సమర్పణ





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సోమవారం ఉదయం స్థానిక గోకవరంబస్టాండ్,అన్నపూర్ణంపేట, పోస్టల్ కాలనీ వద్ద గణపతి నవరాత్రుల సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్న సంతర్ప కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా జనసేన పార్టీ రాజమహేంద్రవరం సిటీ ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ హాజరై భక్తులకు అన్నప్రసాదం వితరణ అందచేశారు.

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంత్రి సుభాష్‌కు అందజేసిన గురుదేవ్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** పట్టణానికి చెందిన గురుదేవ్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం విజయవాడ వరద బాధితులకు అండగా నిలవలనే తపనతో తన వంతు సాయంగా గిరీష్ ప్రభు మనిమల దంపతులు 22 వేల రూపాయలు ఆర్ధిక సాయం చెయ్యడం జరిగింది.ఈ ఆర్ధిక సాయన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసశెట్టి సుభాష్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కు చెక్కును ఆంధ్రప్రదేశ్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రంలో వీరితోపాటు స్కూల్ సిబ్బంది,కూటమి నాయకులు పాల్గొన్నారు.




## కాలనీవాసుల ఎన్నో ఏళ్ళ సమస్య తీరింది

- నేషనల్ హైవే సిబ్బందికి మా ప్రత్యేక కృతజ్ఞతలు
- టిడిపి ఎటపాక మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కణితి మధు



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో సెల్ టవర్ వెనుక ఉన్న కాలనీకి వెళ్లే మట్టి రోడ్డు కాలువ వద్ద నేషనల్ హైవే అధికారులు తూములు ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కనితి మధు, కాలనీ ప్రజల ఎన్నో ఏళ్ల సమస్యను నేషనల్ హైవే సీనియర్ ఇంజనీర్ వేణు, వారి సిబ్బంది దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి తూములు ఏర్పాటు చేసి సమస్య తీర్చినందుకు నేషనల్ హైవే రోడ్డు సిబ్బందికి లక్ష్మీపురం కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బుద్దల సీతారామయ్య, బుద్దల భద్రయ్య, కట్టా నాగేశ్వరరావు, కాదులూరి రాము, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## కలగర వారి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న బత్తుల



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం జీవికే ఫంక్షన్ హాల్ నందు కలగర వారి ఇంట చిరంజీవి సూయాస్ కృష్ణ మొదటి పుట్టినరోజు వేడుక ఘనంగా జరిగింది. ఈ పుట్టినరోజు కార్యక్రమంలో జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పాల్గొని చిరంజీవి సుయాస్ కృష్ణను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## గర్ల్స్ హాస్టల్‌లో నీటి సమస్య తీర్చిన ఎన్జీవో సంస్థ

- కృతజ్ఞతలు తెలిపిన ఏయుపిఎస్ గర్ల్స్ హాస్టల్ విద్యార్థినీలు







**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలోని ఏయుపిఎస్ గర్ల్స్ హాస్టల్ పోలవరం ముంపులో ఉండటంతో 2022లో అధికారులు కూనవరం నుంచి ఎటపాకకు బదిలీ చేశారు. అయితే ఈ గర్ల్స్ హాస్టల్ నందు 2022 నుంచి విద్యార్థినులకు సరైన నీటి సౌకర్యం లేదు. ఈ విషయాన్ని స్థానిక పాఠశాల వార్డెన్, ప్రధానోపాధ్యాయులు, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ దృష్టికి తీసుకెళ్లారు. దాంతో అధికారులు ఎన్జీవో సంస్థ అయిన సమారిటన్ ఫర్ ది నేషన్ దృష్టికి తీసుకెళ్లడంతో ఎన్జీవో సంస్థ వారు సోమవారం నాడు హాస్టల్ ప్రాంగణంలో హ్యాండ్ బోర్, వాటర్ ట్యాంక్ రూ1.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసి విద్యార్థినీల చేతుల మీదుగా ప్రారంభించారు. దాంతో విద్యార్థినీలు, పాఠశాల ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంస్థ అధినేత రామ్‌కుమార్, టీం సభ్యులు, స్కూలు యాజమాన్యం అలాగే సిఆర్పిఎఫ్ బెటాలియన్ కమాండర్, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

### స్థానిక రైతు బజార్లో

## వినాయక చవితి వేడుకలు

**రైతు బజార్లో వినాయకుడు లడ్డూలకు వేలం పాటలు**



**కొత్తపేట రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** రావులపాలెం స్థానిక రైతు బజార్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి, రైతు బజార్లో వినాయక చవితి వేడుకలు సందర్భంగా దాతలు అందించిన రెండు లడ్డులకు సోమవారం రైతు బజార్ ఎస్టేట్ అధికారి గోకరకాండ సుబ్బారావు ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు,ఈ లడ్డూలను దక్కించుకోనేందుకు రైతులతో పాటు స్థానికులు వినియోగదారులు కూడా పోటీ పడ్డారు.ఒక్క రూపాయితో ప్రారంభమైన ఐదు కేజీలు లడ్డును ఆకన ఏసు అనే రైతు రూ 3600 రూపాయలకు పాట దక్కించుకోగా రెండు కేజీలు లడ్డును కర్రీ నాగేంద్ర రూ1700కు పాట దక్కించుకున్నారు వేలంపాటలో పాట దక్కించుకున్న రైతులకు ఈ సంవత్సరం అంతా వ్యాపారం అభివృద్ధి చెందుతుందని ఇక్కడ రైతులు విశ్వాసం, పాట దక్కించుకున్న రైతులకు లడ్డూలను ఎస్టేట్ అధికారి గోకరకొండ సుబ్బారావు చేతుల మీదుగా అందించారు ఈ కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

### రంపచోడవరం

## గురుకుల బాలికల కళాశాలలో దారుణం

- క్రమశిక్షణ పేరుతో విద్యార్థినిలపై కళాశాల ప్రిన్సిపాల్ ప్రసూన కఠిన చర్యలు
- గతం కొంత కాలంగా క్రమశిక్షణ పేరుతో జరుగుతున్న దారుణాలు



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ ప్రతినిధి :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఏపీ.ఆర్. ఎస్ (బాలికల) కళాశాలలో దారుణం చోటు చేసుకుంది. ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినిలను క్రమశిక్షణ పేరుతో కళాశాల ప్రిన్సిపాల్ ప్రసూన 200 గుంజీలు (సిట్ ఔట్)లు తీఇంచడం తో 43 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతో రంపచోడవరం ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. విద్యార్థుల పట్ల అత్యంత అమానుషంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్ ప్రసూన పై తక్షణ మే చర్యలు తీసుకోవాలని నడవలేకుండా ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని గిరిజన హాస్టల్స్ లో, కళాశాలలో ఐటీడీఏ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి అని సీఐ టీ యు జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ ఆరోపించారు. ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఆయన పరామర్శించారు. ఆయన వెంట సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లోతా. రామారావు, మట్ల వాణిశ్రీ, సిరిమల్ రెడ్డి, శాంతి రాజు, తదితరులు ఉన్నారు.

## గ్యాస్ సిలిండర్ లీక్‌తో బాణాసంచా పేలుడు..





**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం సోమవారం స్థానిక రావుల చెరువు లో దురదృష్టవ శాత్తు గ్యాస్ సిలిండర్ లీక్ తో బాణాసంచా పేలుడు సంభవించడం విచారకరమని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సు భాష్ పేర్కొన్నారు. సోమవారం పేలుళ్ల గాయపడిన క్షతగాత్రులను స్థానిక కిమ్స్ ఆసుపత్రిలో మంత్రివర్యులు పరా మర్శించి ఆరోగ్య స్థితిగతులను వైద్యుల ద్వారా ఆరా తీసి క్షతగాత్రులను ఆయన స్వయంగా పరిశీలించి ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రేలు డు వల్ల పెద్దగా సమీపం లో ఉన్న శ్రీరాములు వారి కరుణా కటాక్షంతో పెద్దగా ప్రాణ నష్టం సంభవించలే దని మంత్రి వర్యులు పేర్కొన్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్య బృం దానికి మంత్రివ ర్యులు సూచించారు భవనంలో ఉన్న ఏడుగురు గాయాల పాలయ్యారని ఒక మహి ళ కాలు విరిగి తీవ్రంగా గాయాలు పాలైందని తెలిపారు. బాణాసంచి తయారీ కు సంబంధించి లైసెన్సు లు లేని వారిపై కఠినమైన చర్యలు గైకొన డం జరుగుతుందని మంత్రివర్యులు స్పష్టం చేశారు. అనంతరం రావులచెరువు 30 వ వార్డు నందు పేలుడు సంఘటన స్థలాన్ని కి చేరుకుని పరిశీలించారు. ఎల్లప్పుడూ ప్రశాంతంగా ఉండే కోనసీమ ప్రాంతం లో ఇలాంటి సంఘటన లు చోటు చేసుకోవడం దుర దృష్టకరమని పేర్కొన్నారు. దీపావళి దసరా వినాయక చవితి పండగ లను పురస్కరిం చుకుని తక్కువ మోతాదులో బాణాసంచా తయారు చేసిన గ్యాస్ సిలిండర్లు ప్రభావంతో దీని తీవ్రత మరింత పెరిగి భవనం నేలమట్టం అవడం జరిగిందని 150 మీటర్లు మీటర్ల దూరం వరకు భవనాలు అద్దాలు కనిపించడం 100 మీటర్ల దూరంలో భవనాలు ప్రేలుడు దాటికి దెబ్బ తినడం జరిగిందన్నారు ఏది ఏమైనాప్పటికీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పూర్తిగా లైసెన్సులు కలిగి ఇళ్ల మధ్యలో కాకుండా గ్రామ శివారు ప్రాంతంలో బాణాసంచా తయారీ దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని ఇళ్ల మధ్యలో బాణాసంచా తయారీ కేంద్రాలు నెలకొల్పితే చుట్టూ ఉన్న ప్రజలు జిల్లా యంత్రాంగం దృష్టికి తేవాలని మంత్రివ ర్యులు స్థానిక ప్రజానీకా నికి సూచించారు. క్షతగాత్రులకు ప్రభుత్వ పరంగా పూర్తిగా వైద్య సహాయం, కోల్పోయిన గృహాలకు నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుం దని మంత్రివర్యులు తెలిపారు. అనంతరం స్థానిక స్త్రీ నిధి ఆసుపత్రి నందు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందు తున్న 23 ఏళ్ల అమ్మాయి ఆరోగ్య ఆరోగ్య స్థితిగతులపై ఆరా తీశారు.ఈ పర్యటన లో మంత్రి వెంట స్థానిక ప్రజాప్రతి నిధులు తదితరులు ఉన్నారు.

## సమస్యలపై రాజీ పడని వ్యక్తి బొజ్జా తారకం

- తారకం ఆశయ సాధనకు కృషి చేద్దాం
- ఆయన పోరాట పటిమ యువత అందిపుచ్చుకోవాలి
- 9వ వర్ధంతి కార్యక్రమంలో పలువురు నివాళి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రచయిత కవి హ్యూమన్ రైట్స్ హక్కుల కోసం, దళిత సమస్యలపై నిరంతరం పోరాటం చేసి, హక్కులు రక్షించిన దళిత ఉద్యమనేత బొజ్జా తారకం 9వ వర్ధంతి కార్యక్రమం న్యాయవాది ఇసకపట్ల రాంబాబు కార్యాలయంలో సోమవారం నిర్వహించారు.తారకం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఎస్పీ నగర ఇంచార్జి ప్రముఖ న్యాయవాది ఇసక పట్ల రాంబాబు మాట్లాడుతూ సమస్యల పట్ల ఎప్పుడూ రాజీపడని మనస్తత్వం గల తారకం నాయకత్వంలో పలు ఉద్యమాల్లో పాల్గొన్నానని గుర్తు చేసుకున్నారు. అనుకున్నది సాధించేవరకు విశ్రమించ లేదన్నారు. ప్రజాప్రతినిధులనే కాదు, న్యాయ స్థానంలో సైతం తన వాదనకు బలంగా కట్టుబడిన నేత తారకం అని నివాళులర్పించారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. మినిస్టర్ ఆఫ్ సోషల్ జస్టిస్ కౌన్సిలర్ జార్జి ఆంటోని మాట్లాడుతూ తారకం హైదరాబాద్ లో రెండు మీటింగులు పెడితే వెళ్లానని గుర్తుచేసుకున్నారు. మీటింగులో మాట్లాడే అవకాశం ఇచ్చారని, తనకు పదవి ఇస్తానని చెబితే వద్దని చెప్పానని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాల్సి ఉందని అన్నారు. యువత దీన్ని కొనసాగించాలన్నారు. నక్కా వెంకట రత్నరాజు,కొనాల లాజరు,కొంకి రమేష్ మాట్లాడుతూ..ఇందిరాగాంధీ విధించిన ఎమెర్జెన్సీలో 14నెలలు వరవరరావు తో కల్సి ఒకే జైలులో ఒకే సెల్ లో బొజ్జా తారకం గడిపారని, ఆవిధంగా ఇందిరా గాంధీని కూడా ఎదిరించారని పేర్కొన్నారు.రాష్ట్రంలో దళిత సమస్యలు ఎక్కడున్నా స్పందించి పోరాటం చేసిన యోధుడని పేర్కొన్నారు. నిద్ర కూడా మానేసి పోరాటాల మీద దృష్టి పెట్టారని అన్నారు. వెంకటాయపాలెం, చుండూరు, కారంచేడు వంటి ఘటనలపై పోరాటం చేసారని పేర్కొన్నారు. భూ పోరాటం కూడా చేసిన తారకం నిరంతరం పోరాటాలతోనే గడిపారని గుర్తుచేసుకున్నారు. ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గుర్రం అనిల్ కుమార్,సోమాబత్తుల విజయ్ కుమార్, ఆర్ అండ్ బి పి.ఆనంద్, బీఎస్పీ రూరల్ ఇంచార్జి కె.సూరిబాబు, వరప్రసాద్, వీ ఆర్ వో దడాల జగ్గారావు, కన్నాబత్తుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### రివర్ బేలో

## క్షత్రియ ఫుడ్స్ హెూటల్ ప్రారంభం

- హాజరైన కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ, మంత్రి దుర్గేష్, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక గౌతమఘాట్‌లోని రివర్ బే రిసార్ట్స్‌లో ప్రసాదరాజు సారధ్యం లో నూతనంగా క్షత్రియ ఫుడ్స్ హెూటల్ పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రముఖుల నడుమ ఆదివారం ప్రారంభ మయింది. ప్రసాదరాజు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, అతిథులకు స్వాగతం పలికారు. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి, నరసాపురం పార్లమెంట్ సభ్యులు భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్,రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ ,అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి, ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు,బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు హాజరై, ఆయా విభాగాలను ప్రారంభించారు.రివర్ బే అధినేత లెఫ్టినెంట్ మూర్తి, జాస్తి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, మాజీ కార్పొరేటర్స్ కెఎన్ రావు బాబు, కురగంటి సతీష్, బొమ్ముల దత్తు, రేలంగి శ్రీదేవి, బిజెపి నాయకులు పరిమి రాధాకృష్ణ, అడబాల రామకృష్ణ, కాలెపు సత్యసాయిరాం, కూటమి నాయకులు పాల్గొన్నారు. కెప్టెన్ పాయింట్‌లో నాన్ వెజ్, ఆవకాయ్ రెస్టారెంట్ ప్రాంతంలో వెజిటేరియన్ ఫుడ్స్ క్షత్రియ ఫుడ్స్ పక్షాన అందుబాటులోకి వచ్చాయి.

## కడుపు నొప్పి తాళలేక యువకుడు ఆత్మహత్య

**సీతానగరం,** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం మిర్తిపాడు గ్రామానికి చెందిన ధార రాముడు అనే 27 సంవత్సరాల వ్యక్తి గత మూడు నెలల నుండి కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. అంతేకాకుండా లివర్ కంప్లైంట్ కూడా ఉంది. శనివారం ఉదయం కడుపునొప్పి భరించలేక కలుపు మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశాడు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే వైద్యం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ రాముడు మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం బంధువులకు మృతదేహాన్ని అందించామని ఎస్సై రామ్ కుమార్ తెలిపారు.

### నేషనల్ కరాటే ఓపెన్ చాపియన్ షిప్‌లో

## సత్తా చాటిన అమలాపురం విద్యార్థులు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ నెల 15 ఆదివారం నాడు ఏలూరు లో సి.ఆర్. రెడ్డీ ఇంజనీరింగ్ కాలేజీ లో నిర్వహించిన నేషనల్ కరాటే ఓపెన్ చాపియన్ షిప్ లో అమలాపురం రెడీబ్రిజ్ దగ్గర లో ఉన్న (ది అమలాపురం డిగ్రీ కాలేజీ )లో ఉన్న సాయి కరాటే క్లాస్సేస్ విద్యార్థులు ప్రతిభ కనభరిచారు అని కరాటే మాస్టర్ దేశంశెట్టి సాయిబాబు తెలియ చేసారు ఈ పోటీలలో భాగంగా పలు రాష్ట్రాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు . సాయి కరాటే స్కూల్ నుండి కటాస్ విభాగం లో ఆర్.వేదాంషి స్వర్ణం .టి.మనస్వి రజతం .పి. జాన్వీక స్వర్ణం .పి.లికిత స్వర్ణం .ఎస్.అభి రజతం .ఎస్.సోహన్ స్వర్ణం .వై.చిన్ను కాంస్యం .ఆర్.భవ్య కాంస్యం బి.సంహిత వెండి .పి.వైష్ణవి కాంస్యం .వై.సర్వన్ కాంస్యం .జోష్నా సాయి కాంస్యం




పి.జాశ్విక కాంస్యం పధకాలను కేవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ పడాల అంజి, నేషనల్ రిఫరీ ఏ. రవి, సి.హెచ్ సురేష్ సార్ లు సాయి కరాటే క్లాస్ స్టూడెంట్స్ కి అభినందనలు తెలియచేసారు.

## వినాయకలడ్డు దక్కించుకొన్న మామిడాల సుబ్రహ్మణ్యం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం కృష్ణుని గుడి సెంటర్ నందు ఏర్పాటు చేసిన వినాయక లడ్డు వేలంపాట స జరిగింది. ఇదే గ్రామానికి చెందిన జనసేన నాయకుడు మామిడాల సుబ్రహ్మణ్యం సుమారు 8,200రూపాయలకు వినాయక లడ్డును పాటలో కైవసం చేసుకొన్నారు.వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను అభినందించి లడ్డును అందజేశారు.ఈసందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, లడ్డును వేలంపాటలో దక్కించుకోవడం ఆనందంగా ఉందని, మనం చేసే ప్రతీ పనిలోనూ వినాయకుడు విజయం ఇస్తాడని తెలిపారు.

## తేటగుంటలో 9 మంది పేకాట జూదరుల అరెస్టు

**శఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తుని శాసనసభా నియోజకవర్గం తుని గ్రామీణ మండలం తేటగుంట గ్రామం శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఆదివారం రాత్రి తుని గ్రామీణ పోలీసులు దాడి చేసారు. ఈ శిబిరంలో పేకాడుతూన్న 9 మంది పేకాట జూదరులను పోలీసులు అరెస్టు చేసారు.

పట్టుకున్న పేకాట రాయుళ్ళ నుండి రూ. 83,906 నగదు, వివిధ ఫర్నిచర్ ను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ పేకాట రాయుళ్లలో అన్నవరం ప్రముఖులు, ఉద్యోగులు ఏఈఓ, సూపర్డెంట్ ఉన్నట్లు, ఈ ప్రముఖుల పేర్లను గోప్యంగా ఉంచేందుకు పోలీసులు ప్రయత్నిస్తూ ఉన్నట్టు ప్రచారంలో ఉంది.

## ముని కూడలిలో గణేష్ నిమజ్జనాల ఘాట్‌ను సందర్శించిన డి.ఎస్.పి

**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. నిమజ్జన సమయంలో ఎటువంటి ప్రమాదములు జరగకుండా అధికారులు ఘాట్ల వద్ద తగు రక్షణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ముని కూడలి నిమజ్జన ఘాట్ ను డీఎస్పీ, సీతానగరం మండల తాసిల్దార్, స్థానిక ఎస్సై మరియు సంబంధిత అధికారులు పరిశీలించారు.



## వరద బాధితులకు ఐజిఎం మినిస్ట్రీస్ తరపున సహాయం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కృష్ణా జిల్లా విజయవాడ పరిసర ప్రాంతాలు జలమయమై జనజీవనం అస్తవస్యమైంది. ఐ జి ఎం మినిస్ట్రీస్ డైరెక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో తన అనుచరులతో కలసి వరద బాధితులకు సహాయం అందించారు. 200 కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఇంకా దీనస్థితిలో ఉన్న కుటుంబాలు చాలా ఉన్నాయని ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐజిఎం మినిస్ట్రీస్ డైరెక్టర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### గురుకుల కళాశాల ప్రిన్సిపాల్

## ప్రసూనపై విచారణకు ఆదేశించిన ఐటిడిఎ పిఓ

**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రంపచోడవరం గురుకుల బాలికల కళాశాలలో ప్రిన్సిపాల్ విద్యార్థులపై వేధింపు లు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళనలపై రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం వెంటనే స్పందించి రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఇ.జాన్ జాన్‌రాజును ఎంక్వైరీ అధికారిగా నియమించడం జరిగింది ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ రంపచోడవరం గిరిజన సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో విద్యార్థులపై ప్రిన్సిపాల్ ప్రసూన వేధిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళన నా దృష్టికి రావడం జరిగిందని పూర్తిస్థాయి దర్యాప్తు చేసి నివేదిక సమర్పించాలని రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఇ.జాన్ రాజును ఆదేశించడం జరిగిందని ఆయన తెలి పారు. ప్రిన్సిపాల్‌పై దర్యాప్తులో తప్పు అని రుజువు అయిన ఎడల శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు.



# పాండే బాత్‌రూమ్ భంగిమ!

అర్జున్‌రెడ్డి హిట్‌తో తారాజువ్వలా దూసుకొచ్చిన షాలినీ పాండే జాడిప్పుడు టాలీవుడ్ లో ఎక్కడా కనిపించని సంగతి తెలిసిందే. నాలుగేళ్ల క్రితం 'నిశబ్దం' సినిమాలో కనిపించింది. ఆ తర్వాత మళ్లీ అమ్మడు పత్తా లేదు. బాలీవుడ్ లో అడపాదడపా సినిమాలు చేస్తోంది గానీ అక్కడా సరైన సక్సెస్ రాలేదు. ఇటీవలే రెండేళ్ల గ్యాప్ అనంతరం 'మహారాజ్' సినిమా చేసింది. ఆ తర్వాత మళ్లీ ఇంతవరకూ కొత్త ప్రాజెక్ట్ ప్రకటించింది లేదు. కొత్త అవకాశాల కోసం ఎదురు చూస్తోంది. కానీ స్టార్ కిడ్స్ వేవ్ కారణంగానూ కొన్ని అవకాశాలు కోల్పోతుంది. ఆ మధ్య షాలిని పాండే నటించాల్సిన సినిమా అన్యన్యా పాండే తన్నుకుపోయింది. ట్యాలెంట్ ఉన్నా? ఆ రకంగా కొన్ని అవకాశాలు కోల్పోతుందనే ప్రచారం ఉంది. ఇక అమ్మడి సోషల్ మీడియా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. సినిమాలతో సంబంధం లేకుండా ఇన్ స్టాలో మాత్రం హీటెక్కిస్తుంది. హాట్ ఫోటోలతో సెగలు పుట్టిస్తుంది. డిజైనర్ దుస్తుల్లో నాకెవ్వరూ సాటి అంటూ పోటీ పడుతుంది. తాజాగా సొగసరి మరో కొత్త ఫోటోతో నెట్టింట్లోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా గ్రేకలర్ డిజైనర్ దుస్తుల్లో క్యామ్ కిచ్చిన ఫోజులు ఇంట్రెస్టింగ్. హెూటల్ గదిలో వివిధ భంగిమల్లో అమ్మడు ఫోజులిచ్చింది. చివరికి ఫోటో సెషన్ కోసం బాత్ రూమ్ ని సైతం విడిచిపెట్టలేదు. బాత్ రూమ్ సింక్ పై కూర్చుని ఇచ్చిన ఫోజు అన్నింటికంటే హైలైట్. ఈసారి అమ్మడి మ్యాకప్ డోష్ పెంచింది. మ్యాకప్ తో ఫేస్ మొత్తం రెడీష్ గా మారిపోయింది. ఐబ్రోస్..హెయిర్ స్టైల్ ప్రతీది సంథింగ్ స్పెషల్ గా హైలైట్ చేసింది. ఇక అమ్మడి రూప లావణ్యంలోనూ మార్పులు తీసుకొచ్చింది. మునుపటి కంటే మరింత సన్నజాజిలా మారింది. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది.



## మోక్షజ్ఞ కోసం రంగంలోకి
# క్రేజీ ప్రొడ్యూసర్

దసరా సినిమాతో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న నిర్మాత సుధాకర్ చెరుకూరి. సందీప్ కిషన్ హీరోగా తెరకెక్కిన రన్ సినిమాతో సినిమాస్ బ్యానర్‌పై నిర్మాతగా సుధాకర్ చెరుకూరి సినీ ప్రయాణం మొదలు పెట్టారు. ఆ తరువాత పడిపడి లేచే మనసు. ఆడాళ్ళు మీకు జోహార్లు. రామారావు ఆన్ డ్యూటీ, విరాటపర్వం, దసరా, రంగబలి సినిమాలు సుధాకర్ చెరుకూరి నిర్మించారు. అయితే నిర్మాతగా ఆయనకి వరుసగా ఐదు ఫ్లాప్ లు వచ్చాయి. తరువాత నానితో చేసిన దసరాతో బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకున్నారు. మరల నాగ శౌర్యహీరోగా చేసిన రంగబలి ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. ప్రస్తుతం సినిమాస్ బ్యానర్‌లో నానితో పాటు, విశ్వక్ సేన్ తో మూవీస్ చేయనున్నాడు. అలాగే కన్నడలో దీక్షిత్ శెట్టి హీరోగా ఒక సినిమాని తెరకెక్కిస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ బ్యానర్ లోనే నందమూరి బాలయ్య నటవారసుడు మోక్షజ్ఞ అరంగేట్రం ఉండబోతోందంట. ఇప్పటికే మోక్షజ్ఞ డెబ్యూ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో సూపర్ హీరో కథాంశంతో ఉంటుందనే టాక్ బయటకొచ్చింది.

# టిల్లు గాని గాళ్ వేడి మీద ఉందిలే

డీజే టిల్లు' లాంటి బ్లాక్‌బస్టర్ చిత్రంలో నటించింది నేహా శెట్టి. అంతకుముందు పూరి వారసుడితో 'రొమాంటిక్'లో నటించినా కానీ 'డీజే టిల్లు' విజయం గేమ్ ఛేంజర్ గా మారింది. నేహా రేంజును ఈ చిత్రం అమాంతం పెంచింది. అటుపై నేహా శెట్టి వరుస చిత్రాలకు సంతకాలు చేసింది. ఇటీవల 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'లో అద్భుత నటనతో ఆకట్టుకుంది. ఈ భామ క్యూట్ లుక్స్, మతి చెడే బోల్డ్ ఫ్యాషన్ సెన్స్ యువతరానికి ఇప్పటికే కనెక్టయిపోయింది. తాజాగా టిల్లు గాని బ్యూటీ లైట్ బ్లూ మినీ డ్రెస్ లో ఫోజులివ్వగా అవి ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. నీలిరంగు డిజైనర్ దుస్తుల్లో నేహా ఎంతో వేడిగా కనిపిస్తోంది. నేహా శెట్టి టోన్డ్ ఫిజిక్ కి సరిపడే డిజైనర్ లుక్ ఇది. మేకప్ లెస్ లుక్ లో శెట్టి ఎంతో బ్యూటిఫుల్ గా కనిపిస్తోంది. ఈ ఆకర్షణీయమైన ఫోటోషూట్ సోషల్ మీడియాల్లో వైరల్‌గా మారుతోంది. తాజాగా షేర్ చేసిన ఫోటోషూట్‌కి నేహా అద్భుతమైన క్యాప్షన్‌ని ఇచ్చింది. "కాంతులను పట్టుకోవడం.. రాత్రులను సొంతం చేసుకోవడం" అంటూ రిథమిక్ గా శీర్షికను జోడించింది. నేపథ్యంలో పబ్ వాతావరణం చూస్తుంటే ఎంతో చిల్లింగ్ గా కనిపిస్తోంది. యువనటి స్పీడ్ కి తగ్గట్టుగా ఈ ఫోటోషూట్ అద్భుతంగా కుదిరింది.





## ఊరించింది దీని కోసమా..?

సినిమాలకు ధీటుగా ఇప్పుడు వెబ్ సీరీస్ లు కూడా పుంజుకున్నాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. సినిమాలకు ధీటుగా ఇప్పుడు వెబ్ సీరీస్ లు కూడా పుంజుకున్నాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఎలాగు సినీ లవర్స్ అంతా కూడా రేటు ఎంత పెంచినా ఓటీటీల సబ్ స్క్రిప్షన్ తీసుకుంటున్నారు. కాబట్టి వారికి కావాల్సిన టైం లో అవసరానికి మించిన కంటెంట్ అందుబాటులో ఉంటుంది. ఈ క్రమంలో వెబ్ సీరీస్ లకు మంచి క్రేజ్ ఏర్పడింది. ఐతే ఈ పాపులారిటీ తీసుకు రావడంలో మీర్జాపూర్ సీరీస్ ఒకటని చెప్పొచ్చు. అమెజాన్ ప్రైం లో 3 సక్సెస్ ఫుల్ సీజన్లు వచ్చాయి. మీర్జాపూర్ మొదటి సీజన్ సూపర్ హిట్ కాగా రెండు, మూడవ సీజన్ జస్ట్ ఓకే అనిపించాయి. ఐతే మీర్జాపూర్ 3 తర్వాత రీసెంట్ గా మీర్జాపూర్ నుంచి బోనస్ ఎపిసోడ్ ఒకటి వస్తుందని ప్రైమ్ వీడియో ఒకటే హడావిడి చేసింది. బోనస్ ఎపిసోడ్ అంటే కథను కొనసాగిస్తూ సర్ ప్రైజ్ ఏదైనా ఇస్తారేమో అని మీర్జాపూర్ సీరీస్ ఫాలోవర్స్ అనుకున్నారు. కానీ తీరా అది చూశాక ఇంత ఊరించింది దీని కోసమా అనేస్తున్నారు. ఇంతకీ బోనస్ ఎపిసోడ్ గా వారు రిలీజ్ చేసింది ఏంటి అంటే మీర్జాపూర్ డిలీటెడ్ సీన్స్ అన్నమాట. మీర్జాపూర్ సీరీస్ లో డిలీటెడ్ సీన్స్ అన్ని కూడా ఒక స్పెషల్ ఎపిసోడ్ లా చేసి రిలీజ్ చేశారు. ఐతే బోనస్ అంటూ నానా హంగామా చేసింది దీని కోసమా అనేస్తున్నారు ఆడియన్స్. మీర్జాపూర్ సీజన్ 1 ని గుర్మీత్ సింగ్, కరణ్ అన్షుమన్, మిహిర్ దేశాయ్ డైరెక్ట్ చేయగా సెకండ్ సీజన్ ను గుర్మీత్ సింగ్, మిహిర్ దేశాయ్ దర్శకత్వం వహించారు.



# జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీలకు మండపేట విద్యార్థులు

## అండర్ 14లో తొలిసారి చాంపియన్

**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్**

జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీల్లో మండపేట విద్యార్థులు జాతీయ స్థాయి కి ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి లో తొలిసారి చాంపియన్ షిప్ సాధించారు. ఈ నెల 14 నుండి 16 వరకు శ్రీకాకుళం జిల్లా పలాస లో 36 వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అంతర్ జిల్లాల సబ్ జూనియర్ బాలబాలికలు టెన్ని కోయిట్ చాంపియన్ షిప్ పోటీలు జరిగాయి. పోటీల్లో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మండపేట వేగుళ్ళ సూర్యారావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. విద్యార్థులు నీలం గౌతమ్ సంజయ్ మొదటి స్థానం సాధించగా కె ఎస్ ఎస్ ప్రసాద్ రెండొవ స్థానం పొందారు. బళ్ళ సత్యనారాయణ ఐదో స్థానం సాధించారు. వీరికి కోచ్ కుంచె రమేష్ శిక్షణ ఇచ్చారు. రాష్ట్ర స్థాయి చాంపియన్ షిప్ కైవసం చేసుకున్న వీరు ఈ నెల 30 నుండి జమ్మూ కాశ్మీర్ లో జరిగే జాతీయ పోటీలలో పాల్గొంటారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెన్ని కోయిట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై డి రామారావు తెలిపారు. అధ్యద్భుత విజయం సాధించిన విజేతలను మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రు వరప్రకాష్, పారిశ్రామికవేత్త వేగుళ్ళ చైతన్య బాబు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాటెన్ని కోయిట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ కృష్ణకుమారి లు అభినందించారు. వేగుళ్ల సూర్యారావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నాగ కుమార్ ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఉపాధ్యాయుల సిబ్బంది వారి విజయానికి ఎంతో సహకరించిన సీనియర్ ప్లేయర్స్ వడ్డది వినయ్ కుమార్ ,పిల్లి రామారావు లు అభినందించారు.

## సినీ కళాకారులకు, టెక్నీషియన్లకు అవకాశాలు కల్పిస్తే
# సినీ పరిశ్రమ ఆంధ్రలో అభివృద్ధి

**"గ్రామ ప్రజలకు విజ్ఞప్తి" సినిమా టైటిల్ ఆవిష్కరణ కార్యక్రమం లో మంత్రి కందుల దుర్గేష్**

**ఏపీలో సినిమా స్టూడియో ఏర్పాటు చేసుకునేందుకు స్థలం కేటాయించాలి : ప్రముఖ హాస్య నటుడు గౌతమ్ రాజు**






**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** సిని పరిశ్రమ ఆంధ్రప్రదేశ్ లో స్థిరపడేందుకు చర్యలు తీసుకుంటామని సినిమా ఆటోగ్రఫీ, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం రాజమండ్రి షెల్టన్ హెూటల్ లో 4 కే ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్ పై నిర్మిస్తున్న గ్రామ ప్రజలకు విజ్ఞప్తి సినిమా టైటిల్ ను ఆవిష్కరించారు. ఈ చిత్రానికి నిర్మాత గా ముంజలూరి పవన్ కుమార్, దర్శకులు గా సాయి విజయ్ శ్రీరామ్, వ్యవహరిస్తున్నారు .ఈ సినిమాలో నూతన నటీనటులు హీరోగా సందీప్, హీరోయిన్ గా కావేరి నటిస్తున్నారు. సినిమా టైటిల్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి టైటిల్ ఆవిష్కరించడం ఆనందంగా ఉందని అన్నారు. సినిమాలు చిత్రీకరణకు కోనసీమ తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలో అనుకూలమైన ప్రాంతాలు ఉన్నాయని అన్నారు. గోదావరి తీరంతో పాటు రంపచోడవరం తదితర అటవీ ప్రాంతాలు అనుకూలమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు విజ్ఞప్తి సినిమాకు ప్రముఖ హాస్యనటులు గౌతమ్ రాజు నేతృత్వం వహించడం అభినందనీయమని అన్నారు. ఉభయగోదావరి జిల్లాల ప్రేక్షకులు వల్లే సినిమాలు నిలబడతాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే తొలి స్టూడియో ధవలేశ్వరం లో దుర్గా మూవీ టోన్ స్టూడియోను ఏర్పాటు చేసినట్లు తెలిపారు . గోదావరి తీరంలో ఎందరో ప్రముఖ దర్శకులు ఆదుర్తి సుబ్బారావు, కె విశ్వనాథ్, ఈ.వి.వి. సత్యనారాయణ, వంశీ వంటి ప్రముఖ దర్శకులు చిత్రాలను నిర్మించి విజయం సాధించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం తో పోల్చితే నైసర్గిక స్వరూపంలో పెద్దదైనప్పటికీ సినిమా నిర్మాణంలో సౌకర్యాలు లేవని అన్నారు. సినిమా నిర్మాణానికి అవసరమైన స్టూడియోలు పోస్ట్ ప్రొడక్షన్ వంటి మౌలిక సౌకర్యాలు లేకపోవడంతో సినీ పరిశ్రమ ఆంధ్రప్రదేశ్లో అభివృద్ధి చెందడం లేదని వివరించారు. సినిమా పరిశ్రమపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు అనుకూలమైన అభిప్రాయం ఉందని, అలాగే సినీ పరిశ్రమ నుంచి వచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఆంధ్రప్రదేశ్ లో సినీ పరిశ్రమ అభివృద్ధి చెందాలని లక్ష్యంతో ఉన్నారని తెలిపారు. నిర్మాత మండలితో చర్చించి ఆంధ్రప్రదేశ్లో తెలుగు సినీ పరిశ్రమ అభివృద్ధి చెందిందేందుకు కృషి చేస్తామని తెలిపారు. తూర్పులో టైటిల్ ఆవిష్కరించిన గ్రామ ప్రజలకు విజ్ఞప్తి సినిమా విజయవంతం అవుతుందని ఆకాంక్షించారు.

**సినిమా స్టూడియోకు స్థలం కేటాయించాలి :** ప్రముఖ హాస్యనటులు గౌతమ్ రాజు మాట్లాడుతూ గోదావరి తీరంలో ఎందరో దర్శికులు దాసరి నారాయణరావు, బాపు, ఈ.వి.వి. సత్యనారాయణ,కే. విశ్వనాథ్ వంటి ప్రముఖ దర్శకులు చిత్రాలు నిర్మించారని తెలిపారు. వారు నిర్మించిన చిత్రాలు విజయవంతంగా ప్రదర్శింపబడ్డాయని పేర్కొన్నారు. తెలుగు సినీ పరిశ్రమ ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి చెందాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ లో సినిమా స్టూడియో ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ లో టెక్నీషియన్లు, ఆర్టిస్టులు, కళాకారులు ఉన్నారని వివరించారు. టెక్నీషియల్ కు కళాకారులకు అవకాశాలు కల్పిస్తే సినీ పరిశ్రమ ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు చిత్ర పరిశ్రమ ద్వారా 63 శాతం నిధులు వెళుతున్నట్టు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ లో చిత్ర పరిశ్రమ అభివృద్ధి చేస్తే రాష్ట్ర అభివృద్ధికి దోహద పడుతుందని అన్నారు.గ్రామ ప్రజలకు విజ్ఞప్తి టైటిల్ ఆవిష్కరణ కార్యక్రమంలో సినిమా దర్శకులు సాయి విజయ్ శ్రీరామ్, నిర్మాత ముంజలూరి పవన్ కుమార్, హీరో సందీప్,హీరోయిన్ కావేరి,చిత్రం యూనిట్ సభ్యులు సహ నటులు డీ శ్రీనివాస్, కావేరి కర్రి తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- హెల్త్ వాయిస్
- కిసాన్ వాయిస్
- విద్యా వాయిస్
- సక్సెస్ వాయిస్
- వనిత వాయిస్
- కిడ్స్ వాయిస్
- తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com